మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 59 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | సోమవారం 24 ఫిబ్రవరి 2025 | వెల : 2-00

మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY


AP State General Secretary
MALAMAHANADU


AP State Joint Secretary
National Consumer Right Commission

Founder & Chairman
Swarna Sagaram Foundation

9440352036
9666038944
vkdvijay09@gmail.com





## అసెంబ్లీ సమావేశాలకు
# సర్వం సిద్ధం

- ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ డిమాండ్..
- సోమవారం నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- అయితే ఈ సమావేశాలకు హాజరవుతున్నామని వైసీపీ ప్రకటించడంతో వాతావరణం ఆసక్తికరంగా మారింది.
- జగన్‌తో సహా ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష హోదాను డిమాండ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**స్వర్ణసాగరం అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధమైంది. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం సభ మరుసటి రోజుకు వాయిదా పడుతుంది. సభ వాయిదా పడిన తర్వాత బీఏసీ సమావేశంలో ఎన్ని రోజులపాటు సమావేశాలు నిర్వహించాలి..? ఏ రోజు ఏ అంశంపై చర్చించాలి..? అనే ఎజెండాను ఖరారు చేస్తారు. మొత్తం రెండు లేదా మూడు వారాల - మిగతా3లో

## గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు
# 92 శాతం మంది హాజరు



- గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది
- పరీక్ష వాయిదా వేయాలంటూ కొన్ని రోజులుగా అభ్యర్థుల ఆందోళనలు
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల వాయిదా వేయలేమని నిన్న ఏపీపీఎస్సీ స్పష్టీకరణ

**స్వర్ణసాగరం అమరావతి**

ఏపీలో నేడు గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ, ఏపీపీఎస్సీ ఈ పరీక్ష నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున - మిగతా3లో



# బానిస మనస్తత్వాలు

- బానిస మనస్తత్వంతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారు
- విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారు
- కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుంది
- అంతరిక్ష రంగంలో దేశం ఏటా పురోగతి సాధిస్తోంది
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ మరింత ముందుకెళ్లాలని
- మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ప్రధాని.

## ప్రజా సేవలో తిరుగులేని
# నాయకుడు ఎర్రన్నాయుడు

- ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడు
- మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్నాడు
- సోషల్ మీడియా వేదికగా ఎర్రన్నాయుడితో ఉన్న ఫొటోను షేర్ చేసిన చంద్రబాబు




**స్వర్ణసాగరం అమరావతి**

ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడు అని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు కొనియడారు. మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్నాడని గుర్తుచేశారు. తన ఆత్మీయ నేస్తం ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదికగా ఎర్రన్నాయుడితో ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు. ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరచిపోని ప్రజా నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు. ప్రజా సమస్యలపై ఆయన స్పందించే విధానం, అనేక క్లిష్టమైన సమస్యలపై పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమని కొనియడారు. రాష్ట్రానికి, తనని నమ్ముకున్న ప్రజలకి న్యాయం చెయ్యాలనే - మిగతా3లో



## చవకగా కేన్సర్ మందులు, దేశవ్యాప్తంగా డేకేర్ సెంటర్లు


- బాగేశ్వర్ థామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన
- కేన్సర్‌తో పోరాడేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో పలు ప్రకటనలు
- కేన్సర్ మందులు చవకగా దొరికేలా చూసేందుకు, మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లోనే కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరిచేందుకు నిర్ణయం

## జనసేన శాసన సభా పక్ష సమావేశంలో
# కీలక నిర్ణయం

**సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాలపై చర్చ**

**స్వర్ణసాగరం అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ శాసనసభా పక్ష సమావేశం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఆదివారం సాయంత్రం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం మొదలైంది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాలను జనసేన ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వివరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వాగతోపన్యాసం - మిగతా3లో





## ఆప్ విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి

- ఈ పదవికి తొలి మహిళగా రికార్డు
- ఆప్ లెజిస్లేటివ్ పార్టీ సభ్యుల సమావేశంలో నిర్ణయం
- పార్టీ క్లిష్ట కాలంలో ఢిల్లీ సీఎంగా ఆమె సేవలందించారు
- ఆరోగ్యకరమైన ప్రతిపక్షంగా ఆప్ తన బాధ్యతలను నెరవేరుస్తుంది
- ప్రజలు ఆప్‌కు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు
- బలమైన ప్రతిపక్షం ఎలా పనిచేస్తుందో తాము చూపిస్తాం

# బానిస మనస్తత్వాలు...

భోపాల్: కొన్ని శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. భారతదేశ మత, సాంస్కృతిక సంప్రదాయాలను కొన్ని శక్తులు వ్యతిరేకిస్తున్నాయని ధ్వజమెత్తారు. మహా కుంభమేళాను ఉద్దేశిస్తూ ఇటీవల ప్రతిపక్షాలు చేసిన విమర్శలపై మోదీ ఘాటుగా స్పందించారు. వారంతా బానిస మనస్తత్వం కలిగిన వారిగా అభివర్ణించారు ప్రధాని మోదీ. ఈ తరహా వ్యాఖ్యలతో దేశ ఐక్యతను దెబ్బ తీయడమే అవుతుంది కానీ దాని వల్ల కలిసొచ్చే ఏమీ లేదన్నారు. అనేక సార్లు విదేశీ శక్తులు సైతం ఈ వ్యక్తులకు మద్దతు ఇవ్వడం ద్వారా దేశాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు.విశ్వాసాలు, నమ్మకాలు, ఆలయాలు, మతం, సంస్కృతితో పాటు మన పండుగలు, సంప్రదాయాలు, ఆచారాలను వీరంతా మంటగలుపుతున్నారు. దాని ఫలితంగా దేశ ఐక్యతను దెబ్బతీయడమే వారు పనిగా పెట్టుకున్నారని మోదీ మండిపడ్డారు.

ప్రధాని మోదీ మధ్యప్రదేశ్ లోని చత్తార్ పుర్లో భాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సెంటర్ సైన్స్ రీసెర్చ? సెంటర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలను ఉద్దేశించిన మోదీ మాట్లాడారు. దేశాన్ని విచ్ఛిన్నం



చేయాలనుకునే శక్తులతో చాలా ప్రమాదకరమన్నారు. మన దేశ సాంప్రదాయలు, సంస్కృతిలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వారు బానిస మసనస్తత్వంతో ఉంటూ దేశ ఐక్యతను దెబ్బ తీయడానికి యత్నిస్తున్నాయన్నారు.

మహా కుంభ మేళాలో తొక్కిసలాల జరిగిన నాటి నుంచి అటు కేంద్ర ప్రభుత్వంపై ఇటు యూపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి ప్రతిపక్షాలు. మహా కుంభమేళా అనేది మృత్యు కుంభ్ మేళా అని పశ్చిమబెంగాల్ సీఎం మమత బెనర్జీ వ్యాఖ్యానించగా, అఖిలేస్ యాదవ్, మల్లిఖార్జున ఖర్గే వంటి వారు సైతం తీవ్ర విమర్శలు చేశారు.

**ఇస్రో పనితీరు గర్వకారణం..**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 100వ రాకెట్ ప్రయోగం పూర్తి చేయడం గర్వకారణంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతరిక్ష రంగంలో దేశం ఏటా పురోగతి సాధిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రోకు ప్రధాని అభినందనలు తెలియజేశారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ప్రధాని.. ఇస్రో, ఏఐ రంగాలపై ప్రధానంగా చర్చించారు.

గతంతో పోలిస్తే ఇస్రో బృందంలో మహిళా శాస్త్రవేత్తల సంఖ్య పెరగడం అభినందనీయమని ప్రధాని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కైలాష్‌ను మోదీ ప్రత్యేకంగా ప్రశంసించారు. గిరిజన భాషలను పరిరక్షించడంలో ఆయన సాయం చేశారంటూ కొనియాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి కొలామి భాషలో కైలాష్ పాటను కంపోజ్ చేశారని ప్రధాని మోదీ అన్నారు.

# ఆప్‌లో చేరిన పంజాబీ నటి సోనియా మాన్

చండీగఢ్: పంజాబ్ నటి సోనియా మాన్ ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సమక్షంలో? పార్టీలో చేరారు. సోనియా రాకను ఆప్ పంజాబ్ స్వాగతించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా.. "కీర్తి కిసాన్ యూనియన్ నాయకుడు ఎస్ బల్దేవ్ సింగ్ కుమార్తె, పంజాబీ నటి సోనియా మాన్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఆమెకు ఆమ్ ఆద్మీ కుటుంబంలోకి స్వాగతం" అంటూ ట్వీట్ చేసింది. మరో వైపు, ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన ఆమ్ ఆద్మీ పార్టీలో సోనియా జాయిన్ కావడంపై చర్చ నడుస్తోంది. 1986లో ఖలిస్తానీ ఉగ్రవాదుల చేతిలో హత్యకు గురైన రైతు కిసాన్ నాయకుడు బల్దేవ్ సింగ్ కూతురే సోనియా మాన్. ఆమె 1986, సెప్టెంబరు 10న ఉత్తర ప్రదేశ్‌లోని హల్ద్వానీలో జన్మించింది. సోనియా అమృత్‌సర్ పట్టణంలో పెరిగింది. హెూలీ హార్ట్ ప్రెసిడెన్సీ స్కూల్ నుండి స్కూల్ విద్యను, అమృత్‌సర్‌లోని బీబీకె డీఏవీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో తన కళాశాల విద్యను పూర్తి చేసింది. పంజాబీతో పాటు ఇతర భాషాల్లో కూడా నటించి సోనియా మాన్ యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. మలయాళం, హిందీ, తెలుగు, మరాఠీతో సహా వివిధ భాషలలో బహుళ చిత్రాలలో నటించింది. సోనియా మాన్ తొలి చిత్రం 'హైడ్ ఎన్' సీక్'. 2014లో హిందీలో తొలిసారిగా కహిన్ హై మేరా ప్యార్‌లో కూడా యాక్ట్ చేసింది. 2020లో వచ్చిన హ్యాపీ హార్డీ, హీర్ చిత్రాల్లోనూ నటించి ప్రశంసలు అందుకుంది. సినిమాలతో పాటు 2018లో మరణించిన ప్రముఖ పంజాబీ



గాయకుడు సిద్ధూ మూసేవాలాతో సహా ప్రసిద్ధ సింగర్లతో కలిసి పని చేసిన ఆమె.. నటిగా రాణిస్తూనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. పంజాబ్‌లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. కాగా, 2022లో జరిగిన పంజాబ్ ఎన్నికల్లో ఆప్ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సీఎం భగంత్ మాన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటైంది. మరో రెండేళ్లలో పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో కేజ్రీవాల్ పంజాబ్‌పై దృష్టి పెట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో 2027లో జరగనున్న పంజాబ్‌లోనైనా అధికారాన్ని నిలబెట్టుకోవాలనే ప్రయత్నాల్లో కేజ్రీవాల్ ఉన్నారు.

# కాంగ్రెస్‌తో విభేదాలపై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: కాంగ్రెస్‌లో మరోసారి విభేదాలు తలెత్తాయా? పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు, అధిష్టానానికి మధ్య విభేధాలు నడుస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై శశిథరూర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు.18వ శతాబ్దం నాటి ఆంగ్ల కవి థామస్ గ్రే కవితలోని పదాలను ఆయన షేర్ చేశారు. "అజ్ఞానం ఆనందంగా ఉన్న చోట తెలివిగా ఉండటం మూర?త్వం" అనే అర్థం వచ్చేలా ఈ కవిత సాగింది.

కాంగ్రెస్, థరూర్ మధ్య విభేదాలు ఏమిటి?

శశిథరూర్ ఇటీవల ఒక ఆర్టికల్‌లో కేరళ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. ప్రధానమంత్రి అమెరికా పర్యటనపై సైతం ప్రశంసలు కురిపించారు. వీటిపై కాంగ్రెస్ పార్టీ గుర్రుమంటోందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై థరూర్ ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ, తాను 16 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ప్రభుత్వంలో తమ పార్టీ ప్రభుత్వం ఉన్నా, ఇతర పార్టీ ప్రభుత్వం ఉన్నా మంచి పనులు చేస్తే ప్రశంసించడం, తప్పు చేస్తే నిలదీయడం తన నైజమని చెప్పారు. కేరళలోని ప్రస్తుత లెఫ్ట్ హయాంలో



ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వృద్ధి గురించి ఒక ఆర్టికల్‌లో చెప్పానే కానీ ప్రభుత్వం గురించి కాదని వివరించారు. ప్రభుత్వం చేయాల్సిందే చాలానే ఉందని అన్నారు. గ్లోబల్ స్టార్టప్ ఎకోసిస్టమ్ రిపోర్డ్ 2024 ఆధారంగా వాస్తవ నిజాలు, లెక్కలను తన ఆర్టికల్‌లో ప్రస్తావించానని తెలిపారు. ఆర్టికల్ మొత్తం చదవి మాట్లాడాలే కానీ ఏదో ఒక లైను ఆధారంగా చేసుకుని కామెంట్ చేయడం సరికాదని ఆయన అన్నారు. అందులో పార్టీ రాజకీయాల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని, ఆర్థిక దివాళా నుంచి రాష్ట్రం బయటపడాల్సిన అవసరాన్ని తన 16 ఏళ్ల రాజకీయ జీవితంలో పదేపదే చెబుతూ వస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో తన పాత్ర ఏమిటనే విషయంలో క్లారిటీ లేకపోవడంతో శశిథరూర్ అసంతృప్తితో ఉన్నారనే వార్తలు కొద్దికాలంగా వినిపిస్తున్నాయి. పార్లమెంటులో కీలక డిబేట్‌లలో పాల్గొనే అవకాశం ఇవ్వడం లేదని, సమస్యను పరిష్కరించడంలో రాహుల్ గాంధీ విఫలమయ్యారని ఆయన అసంతృప్తితో ఉన్నట్టు చెబుతున్నారు.

**రాహుల్‌ను కలిసిన శశిథరూర్**

కాగా, శశిథరూర్ రాసిన ఆర్టికల్‌పై కేరళ కాంగ్రెస్ యూనిట్ విమర్శలు గుప్పించిందన్న వార్తల నేపథ్యంలో రాహుల్ గాంధీని గత మంగళవారంనాడు శశిథరూర్ కలుసుకున్నారు. రాహుల్‌తో చక్కటి సంభాషణ జరిగిందని సమావేశానంతరం శశిథరూర్ తెలిపారు. సమావేశంలో ఏ అంశాలు చర్చకు వచ్చాయనే వివరాలను ఆయన దాటవేశారు. పార్టీ తనను పక్కకు పెట్టడంతో అసంతృప్తిగా ఉన్నారా అని అడిగినప్పుడు.. తాను ఎప్పుడూ ఎవరైనా ఫిర్యాదు చేయలేదని ఆయన క్లుప్తంగా సమాధానమిచ్చారు.

# చవకగా కేన్సర్ మందులు, దేశవ్యాప్తంగా డేకేర్ సెంటర్లు

చతర్పూర్: కేన్సర్ మందులను చవకగా అందుబాటులో తేవడంతో పాటు దేశంలోని అన్ని జిల్లాల్లోనూ కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరవాలని కేంద్ర నిర్ణయించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని చతర్పూర్‌లో బాగేశ్వర్ థామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిరీట్‌కు ప్రధాని ఆదివారంనాడు శంకస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేన్సర్‌తో పోరాడేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో పలు ప్రకటనలు చేశామని గుర్తుచేశారు. కేన్సర్ మందులు చవకగా దొరికేలా చూసేందుకు, మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లోనే కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరిచేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

**మహాకుంభ్‌పై ప్రశంసలు**

ప్రధాని తన ప్రసంగంలో మహాకుంభ్‌ను విజయవంతం చేసేందుకు పారిశుధ్య కార్మికులు, పోలీసులు సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేశారని ప్రశంసించారు. ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన 'గ్రేట్‌కుంభ్' ఇదని అన్నారు. వేలాదిమంది వైద్యులు, వలంటీర్లు అకింతభావంతో, కేవల సేవాభావంతో పనిచేశారని అన్నారు. దేశంలోని మత, సాంస్కృతిక సంప్రదాయాలను విమర్శిస్తున్న వారిపై ప్రధాని



నిశిత విమర్శలు గుప్పించారు. కొందరు నేతలు మతాన్ని పరిహసిస్తూ, ప్రజలను విడగొడుతూ, తరచు దేశాన్ని, విశ్వాసాలను బలహీనపరిచే విదేశీ శక్తులకు మద్దతు పలుకుతున్నారని అన్నారు. శతాబ్దాలుగా హిందూయిజాన్ని వ్యతిరేకించే వారు మన నమ్మకాలు, ఆలయాలు, సంస్కృతి, సంప్రదాయాలపై దాడులు చేస్తూనే ఉన్నారని అన్నారు. ప్రగతిశీలక మతాన్ని, ఐక్యతను దెబ్బతీయడమే వారి లక్ష్యంగా ఉందన్నారు. ఈ క్రమంలో దేశంలో ఐక్యతా మంత్రాన్ని జాగృతం చేసేందుకు ధీరేంద్ర శాస్త్రి విశేష కృషి చేశారని, ఆయన చొరవతో ఇప్పుడు కేన్సర్ ఇన్‌స్టిరీట్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు.

**ఒక వార్డుకు ప్రధాని తల్లి పేరు**

భాగేశ్వర్ థామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని ఒక వార్డుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తి హీరాబెన్ మోదీ పేరు పెట్టనున్నట్టు ధీరేంద్ర శాస్త్రి ప్రకటించారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో రెండు, మూడేళ్లలో ఆసుపత్రి నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. నిస్సహాయులు, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కేన్సర్ పేషెంట్లకు ఉచితంగా ఇక్కడ వైద్య సేవలను అందిస్తామని తెలిపారు.

## ఆప్ విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి



న్యూఢిల్లీ: అసెంబ్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి పేరు ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం ఆప్ లెజిస్లేటివ్ పార్టీ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ తొలి సమావేశంలో లేవనెత్తాల్సిన అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశానంతరం ఆప్ నేత గోపాల్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ, లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అతిషిని ఏకగ్రీవంగా నిర్ణయించామని, పార్టీ క్లిష్ట కాలంలో ఢిల్లీ సీఎంగా ఆమె సేవలందించారని ప్రశంసించారు. ఆరోగ్యకరమైన ప్రతిపక్షంగా ఆప్ తన బాధ్యతలను నెరవేరుస్తుందని చెప్పారు.

అతిషి మాట్లాడుతూ, ప్రజలు ఆప్‌కు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని, బలమైన ప్రతిపక్షం ఎలా పనిచేస్తుందో తాము చూపిస్తామని తెలిపారు. అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే మహిళలకు ఆర్థిక సాయం అంశాన్ని ఆమోదించి మార్చి 8న నాటికి వారి అకౌంట్లలో రూ.2,500 వేస్తామని మోదీ హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఈ హామీని అమలయ్యేలా చూడం తమ బాధ్యత అని అతిషి చెప్పారు. ఎన్నికలకు ముందే తాము కాగ్ నివేదికను స్పీకర్‌కు పంపామని, దానిని ఆయన ప్రెజెంట్ చేసినట్టు వాళ్లు (బీజేపీ) గందరగోళం సృష్టించారని తెలిపారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 24న ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం, కొత్త స్పీకర్ ఎన్నిక ఉంటుంది. బీజేపీ నేత విజేంద్ర గుప్తాను స్పీకర్‌గా నామినేట్ చేశారు. ప్రొటెం స్పీకర్‌గా అరవింద్ సింగ్ లవ్లీని ఎల్జీ నియమించారు. 25వ తేదీన గత ఆప్ ప్రభుత్వం అవినీతి, అవకతవకలపై కాగ్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతారు.

## మంత్రి మేనల్లుడు, పూల వ్యాపారి మధ్య ఘర్షణ



లక్నో: వీధిలో రద్దీ నేపథ్యంలో మంత్రి మేనల్లుడు, పూల వ్యాపారి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఒకరినొకరు కొట్టుకున్నారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ రాజీపడ్డారు. అయితే వారు కొట్టుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 22న బీజేపీకి చెందిన మంత్రి సోమేంద్ర తోమర్ మేనల్లుడు నిఖిల్ తోమర్, పూల షాపులతో ఇరుకుగా ఉన్న వీధిలో మహీంద్రా స్కార్పియోను డ్రైవ్ చేశాడు. ఎదురుగా ఈ ఆటో రావడంతో వాహనాన్ని నిలిపాడు. కాగా, వాహనం వెళ్లేందుకు దారి లేకపోవడంతో అక్కడున్న ఒక పూల వ్యాపారితో నిఖిల్ వాగ్వాదానికి దిగాడు. మాటా మాటా పెరుగడంతో ఇది ఘర్షణకు దారి తీసింది. దీంతో నిఖిల్ ఆ వ్యాపారిని కొట్టగా అతడు ప్రతిఘటించాడు. ఆ వ్యాపారికి చెందిన మహిళ కూడా నిఖిల్‌పై తిరగబడింది. దీంతో ఒకరిని ఒకరు కొట్టుకున్నారు. ఆ తర్వాత నిఖిల్ తన వాహనంలో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఈ సంఘటన తర్వాత ఇరువర్గాల వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పరస్పరం ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించారు. అయితే కొందరు వ్యక్తుల ప్రమేయంతో వారు రాజీపడ్డారు. ఈ నేపథ్యంలో ఎవరి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## నెరవేరిన ఆస్ట్రేలియా వ్యక్తి చివరి కోరిక.. భారత్‌లో మృతదేహం ఖననం



పాట్నా: ఆస్ట్రేలియాకు చెందిన వ్యక్తి చివరి కోరిక నెరవేరింది. భారతదేశం పట్ల ఎంతో ప్రేమ ఉన్న అతడు తన వీలునామాలో అంతిమ కోరికను పేర్కొన్నాడు. తన మృతదేహాన్ని భారత్‌లో ఖననం చేయాలని అభ్యర్థించాడు. 12వ సారి భారత్‌ను సందర్శించిన ఆయన అనారోగ్యంతో మరణించాడు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి చివరి కోరికను అతడి భార్య నెరవేర్చింది. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో నివసించే డోనాల్డ్ సామ్స్‌కు భారత దేశమంటే ఎంతో గౌరవం, ప్రేమ. ఆస్ట్రేలియన్ హైకమాండ్ అధికారిగా ఆయన రిటైర్డ్ అయ్యారు. సామ్స్ తండ్రి బ్రిటీష్ పాలనలో అస్సాంలో పనిచేశారు. కాగా, డోనాల్డ్ సామ్స్ భారత్‌కు వచ్చినప్పుడల్లా తన తండ్రికి నివాళిగా అస్సాంను సందర్శించేవారు. కోల్‌కతా నుంచి పాట్నాకు గంగా నదిలో బోటులో ప్రయాణించే వారు. భారత్‌తో అనుబంధం పెంచుకున్న ఆయన తన వీలునామాలో ప్రత్యేకంగా అభ్యర్థించారు. తన మృతదేహాన్ని భారత్‌లోని స్మశానవాటికలో ఖననం చేయాలని చివరి కోరికగా పేర్కొన్నారు. మరోవైపు 91 ఏళ్ల డోనాల్డ్ సామ్స్ తన భార్య ఆలిస్ సామ్స్‌తో సహా 42 మంది బృందంతో కలిసి ఇటీవల 12వ సారి భారత్‌కు వచ్చారు. యథావిధిగా అస్సాంను ఆయన సందర్శించారు. ఎప్పటి మాదిరిగానే కోల్‌కతా నుంచి పాట్నాకు గంగా నది ద్వారా క్రూయిజ్‌లో ప్రయాణించారు. అయితే ఫిబ్రవరి 21న బోటులో ఉండగా ఆయన ఆరోగ్యం క్షీణించింది. దీంతో ముంగేర్‌లోని కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కాగా, డోనాల్డ్ సామ్స్ మరణం గురించి భారత యంత్రాంగం, ఆస్ట్రేలియా రాయబార కార్యాలయానికి ముంగేర్ జిల్లా అధికారులు సమాచారం ఇచ్చారు. తన భర్త వీలునామాలో పేర్కొన్న ఆయన చివరి కోరికను నెరవేర్చేందుకు సహకరించాలని భార్య ఆలిస్ సామ్స్ ఆస్ట్రేలియా ఎంబసీని అభ్యర్థించింది. అనుమతి పొందడంతో ముంగేర్ జిల్లా యంత్రాంగం ఆ మేరకు ఏర్పాట్లు చేసింది. దీంతో శనివారం చురంబాలోని క్రైస్తవ స్మశానవాటికలో డోనాల్డ్ సామ్స్ మృతదేహాన్ని క్రైస్తవ ఆచారాలతో ఖననం చేశారు. జిల్లా కలెక్టర్ అవ్నిష్ కుమార్ సింగ్ ఈ విషయాన్ని ధృవీకరించారు.

మా కలం - సామాన్యుడి బలం
RNI No : APTEL/2020/1906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# జనసేన శాసన సభా పక్ష సమావేశంలో కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

చేశారు. అనంతరం చట్టసభల్లో తన అనుభవాలను సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్‌తోపాటు కందుల దుర్గేష్.. తోటి ఎమ్మెల్యేలతో పంచుకున్నారు.

బడ్జెట్ సమావేశాలు జనవరి 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోజు.. గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపనున్నారు. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 28వ తేదీన సభలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పట్టనున్నారు. అసలు అయితే ఈ బడ్జెట్‌ను మార్చి 4వ తేదీన ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తొలుత భావించింది కానీ.. అనివార్య కారణాల వల్ల ఈ బడ్జెట్‌ను నాలుగు రోజుల ముందుకు జరిపింది.

మరోవైపు.. ఫిబ్రవరి 22, 23 తేదీల్లో ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడితోపాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు భావించారు. అందుకోసం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడులను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అయితే అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమం సైతం వాయిదా పడింది.

ఈ నేపథ్యంలో సభలో సభ్యులు ఎలా మసులుకోవాలనే అంశంపై పార్టీ సీనియర్లతో.. కొత్తగా ఎన్నికైన జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు శిక్షణ ఇస్తున్నారు. మరోవైపు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు. ఆయనతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా సభను తరలి రానున్నారు.

మరోవైపు.. రేపటి నుంచి 47వ శాసన మండలి, 16వ శాసనసభ మూడవ సమావేశ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ




ఏర్పాట్లకు సంబంధించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా నిర్వహించారు. గవర్నర్ ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభకు హాజరు కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు పాసులు జారీ చేయడం లేదని స్పష్టం చేశారు. వారికి ఎట్టి పరిస్థితుల్లో ప్రవేశం ఉండదని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులను శాసనసభ ప్రాంగణంలోకి అనుమతించరని చెప్పారు. అందుకోసం వచ్చే వారు... సీఎంవోలనే భేటీ కావాల్సి ఉంటుందని సూచించారు. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని.. అలాగే పోలీసు శాఖకు సహకరించాలని ఈ సందర్భంగా అందరికీ వారు విజ్ఞప్తి చేశారు.

సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న మీడియా పాయింట్, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా పరిశీలించి ఈ సందర్భంగా స్పీకర్ పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర ఇతర ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

పాటు సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ సమావేశాలకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహా ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందే అని పట్టుబట్టే అవకాశాలున్నాయి. . ప్రతిపక్షంలో ఉన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాసమస్యలపై గొంతువిప్పేది తాము మాత్రమే కాబట్టి.. ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా కోరుతూ ఇప్పటికే హైకోర్టులో వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్‌ను హైకోర్టు కోరినా.. ఇప్పటివరకూ తన అభిప్రాయాన్ని చెప్పలేదు.

ఈ క్రమంలో ప్రతిపక్ష హోదాపై మళ్లీ రాజకీయాలు వేడెక్కాయి.. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు అసెంబ్లీకి వెళ్ళాలని నిర్ణయించుకున్నామని చెప్పారు. ఎవరికో భయపడి అసెంబ్లీకి వెళ్లడంలేదని.. ప్రజా సమస్యలపై పోరాడేందుకు వెళ్తున్నామన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా.. కూటమి ప్రభుత్వం అవమానిస్తోందని ఆరోపించారు. జగన్‌కు సరైన భద్రత కూడా ఇవ్వడంలేదని.. దీనిపై న్యాయపోరాటం చేస్తామన్నారు వైవీ సుబ్బారెడ్డి..

అసెంబ్లీ ప్రాంగణంలో కట్టుదిట్టంగా నిబంధనలు అమలు

మరోవైపు అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ప్రాంగణంలో




నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. పాసులు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించనున్నారు. మండలి ఛైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంకు మాత్రమే అసెంబ్లీ గేట్ 1 నుంచి అనుమతి ఉంటుంది. గేట్ 2 నుంచి మంత్రులకు మాత్రమే అనుమతి ఇస్తారు. గేట్ 4 నుంచి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మాత్రమే అనుమతిస్తూ బులెటిన్ జారీ చేశారు.

మండలి ఛైర్మన్, స్పీకర్, ముఖ్యమంత్రులు వచ్చి వెళ్లే కారిడార్‌లోకి ఇతరులెవరికీ అనుమతి లేదని స్పష్టం చేశారు. మంత్రులు, సభ్యుల వ్యక్తిగత సహాయకులను అవసరం మేరకు మాత్రమే అనుమతిస్తామని.. ఇతరులకు అనుమతి లేదన్నారు. శాసనసభ పరిసరాల్లో సమావేశాలు, ప్రదర్శనలు, ధర్నాలు, బైఠాయింపులు పూర్తిగా నిషేధించారు. అయితే ఇదంతా జగన్ వస్తున్నందుకే అంటూ వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు.

# రూ.3 లక్షల కోట్లతో.. బడ్జెట్

**విజయవాడ :** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 24న ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే. ఏపీ అభివృద్ధిలో ఈ బడ్జెట్ కీలక పాత్ర పోషిస్తుందని నేతలు చెబుతున్నారురాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 28న చట్ట సభలకు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. పయ్యావుల కేశవ్ శాసనసభలో బడ్జెట్ ప్రవేశపడతారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రవేశపెట్టే తొలి పూర్తిస్థాయి బడ్జెట్ ఇదే కావడంతో.. ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఉభయ సభల సమావేశం ప్రారంభం సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. ఈనెల 25న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉండనుంది.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలో చెప్పిన పథకాల అమలు కోసం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం వనరుల సమీకరణపై ఆర్థిక శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అధికారులతో రెండు మూడుసార్లు సమావేశమయ్యారు.చంద్రబాబుతో సమావేశం తర్వాత.. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్.. అన్ని శాఖల మంత్రులు, కార్యదర్శులతో సమావేశాలు నిర్వహించారు. ఆయా శాఖల ప్రతిపాదనలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఆయా శాఖల కార్యదర్శులు ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు సమర్పించారు. ముఖ్యంగా జలవనరుల శాఖ, సాంఘీక సంక్షేమ శాఖ, విద్య, వైద్య శాఖలకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇటు కేంద్ర ప్రాయోజిత పథకాలను ఎక్కువగా వినియోగించుకునేందుకు అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. అటు కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు రాబట్టేలా ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ.. నిధులు



సమీకరించుకోవాలి ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖ ద్వారా కేంద్రం నుంచి ఎక్కువ నిధులు పొందవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను.. కొత్త ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక విధానాన్ని అమలు చేసింది. దీంతో ఆదాయం తగ్గింది. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేస్తోంది. ఇది కొంతమేర ఊరటనిస్తోంది. అయితే.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రత్యేక సాయం చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరుతున్నారు.గత ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను కూడా తాకట్టు పెట్టిందని.. ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని కూటమి నేతలు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.94 లక్షల కోట్లతో నవంబర్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇప్పుడు రూ.3 లక్షల కోట్లు దాటే అవకాశం ఉందని తెలుస్తోంది.

సరే.. ఇవన్నీ పక్కనపెడితే బడ్జెట్ పై ఇప్పటికే అధికారులు కసరత్తులు చేశారు. ప్రాధాన్యత రంగాలకు కేటాయింపులపై చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా అధికారులతో సమావేశమై ఏ ఏ శాఖలకు నిధులు కేటాయింపులు జరపాలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈసారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 25 సంవత్సరానికి 2.95 లక్షల కోట్లతో బడ్జెట్ అంచనాలను రూపొందించి గత శాసనసభలో ప్రవేశపెట్టింది. ఇందులో రెవెన్యూ వ్యయంగా 2,35,916 కోట్లు, మూలధన వ్యయంగా 32,712 కోట్ల రూపాయలుగా చూపించింది. ప్రభుత్వం మారింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం మూడు లక్షల కోట్లకు పైగానే బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టే అవకాశముంది... అయితే గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలకు నిధుల కేటాయింపుపైనే ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వరసగా మూడు నెలలకు మూడు హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. మార్చి నెలలో మహిళలకు బస్సు ప్రయాణం, ఏప్రిల్ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ, మే నెలలో తల్లికి వందనం కార్యక్రమాలను అమలు చేయాలని ఇప్పటికే చంద్రబాబు నిర్ణయించారు. ఈ మూడు పథకాలకు సంబంధించి దాదాపు పదిహేను నుంచి ఇరవై వేల కోట్ల నిధులు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే ఈ పథకాలకు సంబంధించి ఇంత వరకూ విధివిధానాలను ఖరారు చేయకపోవడంతో పాటు నిధులు ఎంత కేటాయిస్తారన్న దానిపై కూడా చర్చ జరుగుతుంది. మరొక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్రీమ్ ప్రాజెక్ట్ అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కూడా నిధులు కేటాయించాలి. కేవలం పోలవరానికి మాత్రమే కాకుండా బనకచర్లకు కూడా నిధులు కేటాయించాల్సి ఉంటుంది. బనకచర్ల ను చంద్రబాబు గేమ్ ఛేంజర్ గా అభివర్ణిస్తుండటంతో దానికి నిధులు కేటాయించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. మరొక వైపు సంక్షేమ పథకాలకు కూడా పెద్దయెత్తున నిధులు కేటాయించాల్సి ఉంటుంది. బడ్జెట్ లో కేటాయింపులను బట్టే అవి అమలవుతాయా? లేదా? అన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశముంది. అందుకే మార్చి 3వ తేదీన ప్రవేశ పెట్టే బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి కూటమి ప్రభుత్వం ఏంచేస్తుందన్నది చూడాలి.

## ప్రజా సేవలో తిరుగులేని నాయకుడు ఎర్రన్నాయుడు

-మొదటిపేజీ తరువాయి

బలమైన సంకల్పం ఉంటే భాష అసలు సమస్యే కాదంటూ దిల్లీ రాజకీయాల్లో ఎర్రన్న చెరగని ముద్ర వేసారని గుర్తు చేసుకున్నారు. ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

**సొంత గ్రామంలో..**

శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో దివంగత మాజీ కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎర్రన్నాయుడు భార్య విజయమ్మతో కలసి ఆయన కుమారుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎర్రన్న సోదరుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఇతర కుటుంబ సభ్యులు, జిల్లా లోని పార్టీ ముఖ్య నేతలు ఎర్రన్నాయుడు ఘాట్ వద్ద నివాళులు అర్పించారు.

## గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు 92 శాతం మంది హాజరు

-మొదటిపేజీ తరువాయి

ఈ దశలో పరీక్ష వాయిదా వేయలేమని నిన్ననే స్పష్టం చేసింది. గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 92,250 మంది అభ్యర్థుల్లో 86,459 మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోగా.. వారిలో 92శాతం మంది హాజరయ్యారని అధికారులు వెల్లడించారు.

గ్రూప్-2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలని కూటమి ప్రభుత్వం సూచించినా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాత్రం యథావిధిగా పరీక్ష నిర్వహించింది. పరీక్ష నిర్వహణ అభ్యర్థులకు శ్రేయస్కరం కాదని, హైకోర్టులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాల్సినందున వాయిదా వేయాలని ఏపీపీఎస్సీ కార్యదర్శికి సాధారణ పరిపాలన శాఖ లేఖ రాసింది. పరీక్ష రాసే అభ్యర్థులు డిగ్రీ పూర్తిచేసిన వారని, వాయిదా వేస్తే అది శాసనమండలి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఏపీపీఎస్సీ కార్యదర్శి శనివారం సాయంత్రం ప్రభుత్వానికి లేఖరాశారు. శాసనమండలి ఎన్నికలు నిర్వహించే కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలోనే ఏపీపీఎస్సీ ఉన్న విషయాన్ని అందులో గుర్తుచేశారు. వాయిదా నిర్ణయం డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులను ప్రభావితం చేస్తుందన్న విషయాన్ని అందులో పేర్కొన్నారు. ఈ క్రమంలో పరీక్ష నిర్వహణపై శనివారం రోజంతా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చివరి వరకు వాయిదా పడుతుందన్న ఆశతో ఉన్నవారు.. దూరప్రాంతాల్లో ఉన్న పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు ఇబ్బంది పడ్డారు.

## సైలెంట్‌గా జిల్లా టూర్లలలో జగన్

**గుంటూరు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు దాటిపోయింది కానీ ప్రతిపక్ష నేతగా జగన్ తన మార్క్ చూపించడంలో విఫలమయ్యారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఆయనకు లేనప్పటికీ ఏపీలో ఉన్న ఏకైక ప్రతిపక్ష నేత మాత్రం ఆయనే. దానికి తగ్గట్లుగా పోరుబాట ఎంచుకుంటారని.. అనుకున్నారు కానీ ఆయన నింపాదిగా ఉన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగే వరకూ వేచి చూడాలని అనుకున్నారు. అందుకే కార్యకర్తలను పరామర్శించేందుకు ఆయన జిల్లాల టూర్ పెట్టుకున్నారు. కానీ దాని గురించి ఇప్పుడు మాట్లాడటం లేదు. కానీ ప్రజా సమస్యలపై మాత్రం మెల్లగా పర్యటనలు ప్రారంభించాలని డిసైడయ్యారు. జగన్ రెండు రోజుల కిందట బెంగళూరు నుంచి వచ్చారు. రాగానే విజయవాడలో వంశీ ని జైలులో పరామర్శించారు. అక్కడ ఓ పాప ఆయన కోసం ఏడవడం.. ఆ పాపతో సెల్ఫీ దిగడం వంటి కార్యక్రమాలతో జగన్ మళ్లీ తన రాజకీయం ప్రారంభించారని వైసీపీ నేతలు అర్థం చేసుకుననారు. వెంటనే గుంటూరులో మిర్చి రైతుల పరామర్శకు అని వెళ్లారు. ఎన్నికల కోడ్ ఉన్నా సరే లెక్క చేయలేదు. అనుమతి లేని పర్యటనకు పోలీసులు కూడాపెద్దగా బందోబస్తు ఏర్పాటు చేయలేదు. ఆక్కడ ఆవేశంగా చంద్రబాబుపై విమర్శలు చేశారు. మిర్చి కోరు కారణంగా ఇబ్బంది పడినప్పటికీ కొంత మంది రైతులతో మాట్లాడి వెళ్లారు. అక్కడ కూడా జగన్ మార్క్ కనిపించింది. జగన ఇటీవలి కాలంలో ఎక్కువగా బెంగళూరులోనే ఉంటున్నారు. వారానికి మూడు లేదా నాలుగు రోజులు తాడేపల్లిలో ఉంటున్నారు. దానికి సంబంధించి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు కానీ ఏపీకి వచ్చిన రోజుల్లో తాడేపల్లిలో పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించేవారు. అయితే ఇక నుంచి ఓ జిల్లా పర్యటనకు వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ప్రజాసమస్యలను తీసుకుని ఆ సమస్య పరిశీలనకు జగన్ ప్రజల్లోకి వెళ్లాలని అనుకుంటున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. తన ప్లాన ను బయట పెట్టలేదు కానీ అన్ ప్లాన్డ్ గానే ఆయన ప్రజల్లోకి వెళ్తే మంచి స్పందన వస్తుందని కొత్తగా వ్యూహకర్తలు ప్లాన్ రెడీ చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. అసెంబ్లీకి హాజర్యయేందుకు సిద్ధంగా లేరు. ప్రతిపక్ష నేత హోదా ఇచ్చి చంద్రబాబుతో సమానంగా మాట్లాడే అవకాశం ఇస్తేనే వస్తానని ఆయనంటున్నారు కాబట్టి హాజరయ్యే అవకాశం లేదు. అయితే అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ఆయన సైలెంట్ గా ఉండే అవకాశం లేదు. ఏదో ఓ రాజకీయ కార్యక్రమం పెట్టుకుంటారు. గతంలో ఆయన మాక్ అసెంబ్లీ నిర్వహించాలని అనుకున్నారు. కానీ నిర్వహించలేదు. ఈ సారి జనాల్లోకి వెళ్లాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లలేదో తన వాదన వినిపిస్తూ.. అక్కడి నుంచి ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తానని ఆయన వ్యూహాన్ని ఖరారు చేసుకునే అవకాశం ఉంది.

## అర్ధరూపాయికి టమోటా

**కర్నూలు :** టమాటా ధరలు రోజురోజుకూ పతనం అవుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కిలో రెండు రూపాయలకు కూడా మార్కెట్ లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం లేదు. మొన్నటి వరకూ కిలో నలభై నుంచి యాభై వరకూ బయట మార్కెట్ లో పలికిన టమాటా ధర నేడు పది రూపాయలకు పడిపోయింది. టమాటా తినే వినియోగదారులకు ఇది లాభదాయకమే అయినప్పటికీ, దానిని పండించే రైతులు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు. పత్తికొండ, మదనపల్లి మార్కెట్ లో కిలో టమాటా ధర అర్థ రూపాయికి కూడా కొనేవారు లేరు. దీంతో టమాటా పండించిన రైతులు కనీసం తాము పండించిన దానికి పెట్టుబడి రాకపోవడంతో మార్కెట్ బయట పారేసి వెళుతున్నారు. మరికొందరు రైతులు మాత్రం పొలాల్లోనే పశువుల మేతగా టమాటాను వదిలేస్తున్నారు. టమాటా కోయడానికి రైతులు కూలీలకు చెల్లించాల్సిన మొత్తం కూడా రాదని తెలియడంతో దానిని కోయడం అనవసరమని పొలాల్లోనే వదిలేస్తున్నారు. పశువులకు మేతగా తీసుకెళ్లవచ్చని కొన్ని చోట్ల పశువుల కాపర్లకు రైతులు చెబుతున్నారు. దీంతో టమాటా ధరలు ఇప్పట్లో పెరిగే అవకాశం లేదని తెలిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా నవంబరు మాసం నుంచి టమాటా దిగుబడులు ఎక్కువగా వస్తుంటాయి. ఇతర రాష్ట్రాల నుంచి కూడా దిగుమతి అవుతుంటాయి. అందుకే కావాల్సిన దానికన్నా ఎక్కువ టమాటా మార్కెట్ లోకి వస్తుంది. దీని వల్ల ధరలు పడిపోతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. టమాటా ధరల రైతులు ఆందోళన వ్యక్తం చేయడంతో ఏపీ ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. టమాటాకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వ్యవసాయశాఖ చర్యలను ప్రారంభించింది. అనంతపురం, కర్నూలు, విజయనగరం జిల్లాల్లో ప్రభుత్వం టమాటా కోనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. ఇప్పటివరకు రైతుల నుంచి కిలో ఎనిమిది రూపాయల చొప్పున వెయ్యి క్వింటాళ్ల టమాటా కొనుగోలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. విజయవాడ, విశాఖ, రాజమండ్రి, గుంటూరు రైతుబజార్లలో టమాటా విక్రయాలు చేపట్టారు. నాఫెడ్, ఏసీసీఎఫ్ ద్వారా ఆపరేషనల్ ఖర్చులు భరించేలా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. కిలో టమాటాపై పది రూపాయల నుంచి పదిహేను రూపాయల గిట్టుబాటు ధర అందేలా ఏపీ వ్యవసాయశాఖ చర్యలు ప్రారంభించింది. కానీ ఇప్పటికీ రైతులు తమకు గిట్టుబాటు ధర లభించడం లేదని చెబుతున్నారు. తమిళనాడు, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో విక్రయించేలా కేంద్రంతో చర్చలు ప్రారంభించింది.

# దేశాన్ని ప్రజలను కొల్లగొట్టే కేంద్ర బడ్జెట్ ఇది

**రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23**

కేంద్ర బడ్జెట్ పైన రేణిగుంట సిపిఎం పార్టీ కార్యాలయం వద్ద రౌండ్ టేబుల్ సమావేశం సందర్భంగా వామపక్ష పార్టీలు కలిసి ప్రెస్ మీట్ ఆదివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, సిపిఐ మండల సీనియర్ నాయకులు తులసి రాజన్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 50 లక్షల కోట్ల రూపాయలు కేటాయింపులు అంతా దేశ ప్రయోజనాల కంటే శతకోటీశ్వరుల ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ గా ఉందని విమర్శించారు. ఆదాని-అంబానీ లాంటి బడా పెట్టుబడిదారుల పన్నులు 30 నుంచి 22 శాతానికి గతం లో తగ్గించిన విధంగానే తగ్గించి ఇచ్చారని, అదే పేదలకు ఇచ్చే ఆహార సబ్సిడీకి 10వేల కోట్లు, ఎరువుల సబ్సిడీకి 20 వేల కోట్లు తగ్గించారని విమర్శించారు. గ్రామీణ పేదల ఉపాధి హామీ పథకానికి, అంగన్వాడి ఐసిడిఎస్ పథకానికి నిధులు కేటాయింపులు తగ్గించారు. నాలుగేళ్లుగా విశాఖ ఉక్కు కై పోరాడుతున్న నిధులు ఊసే లేదు పోలవరం, రాజధాని, మెట్రో రైలు, రాష్ట్ర విభజన చట్టంలో హామీ ఇచ్చిన విధ ంగా నిధులు కేటాయిం పులు లేకపోవడం, ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని తెలుగుదేశ కూటమి ప్రభుత్వం జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యతిరేకించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట సిపిఎం కార్యదర్శి కె. ఈశ్వరమ్మ, చీరాలయ్య, ఏర్పేడు మండల నాయకులు రంగయ్య, పద్మమ్మ, ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్, సిపిఐ మండల సీనియర్ నాయకులు తులసి రాజన్ తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 23**

ఈ నెల ఫిబ్రవరి 26 వ తేది బుధవారం జరుపుకునే శివరాత్రి పండుగ సందర్భం ను పురస్కరించుకుని త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక బంగారు పాళ్యం2 కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని కొరివివారి పల్లి దళితవాడ గ్రామాల్లో,సత్రం,కల్లూరు పల్లి గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం,శివరాత్రి పండుగ పై ప్రచారం చేయడం జరిగింది శివరాత్రి పండుగ విశిష్టత శివలింగం పైన ఉన్న మూడు విభూతి రేఖలు జీవాత్మ ఆత్మ పరమాత్మ లకు గుర్తు అని ఆత్మ ను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడు అని, అందుకే మధ్య లో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెడుతారు మూడు ఆత్మ ల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికం లో ముఖ్యమైన విషయం అని శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానం ను తెలియజేయడం అని అర్థం అని అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి అని అంటారు కావున అందరూ మోక్షం పొందాలి అనేదే శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు జీవితం లో ఒక సంవత్సర కాలం గడిచి పోయినది అని గుర్తు చేయడానికి ఈ పండుగలు వస్తున్నాయి అని అర్థం చేసుకోవాలి విలువైన సమయాన్ని ఆయుష్షు ను దైవ ధ్యాస లో ఉంచాలి అనేదే ఈ పండుగ ల అంతరార్థం అని ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి బంగారు పాళ్యం 2 కమిటీ అధ్యక్షుడు పి.ధనుంజయ, సభ్యులు ఆర్.మునిరత్నం,ఎం. ఆనంద,ఎం.మీనాక్షి, లలిత,ఆర్.సరళా దేవి తదితర సభ్యులు పాల్గొన్నారు



# ఆడపిల్లల మరణాలకు బాల్యవివాహమే కారణం

**బాల్య వివాహాలపై పోలీసులు ఉక్కు పాధం...**

**శ్రీసిటీ సీఐ శ్రీనివాసులు ఎస్సై హరిప్రసాద్ హెచ్చరిక**

**ఆడ బిడ్డలను చదువుకు దూరం చేయొద్దు.**

**వారి భవిష్యత్తుతో ఆడుకోవద్దు**

**తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చిన శ్రీ సిటీ సీఐ, ఎస్ఐ**

**శ్రీ సిటీ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23**



మహాశివరాత్రి సందర్భంగా బాల్య వివాహాలు చేయ డం ఆడబిడ్డల జీవితాలను నాశనం చేయడమే నని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని శ్రీ సిటీ సీఐ శ్రీనివాసులు బాల్యవివాహాలపై కఠిన చర్యలు తీసుకుంటామంటూ బాల్య వివాహాలను ఆపుదల చేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా ససి ఐ బి వి శ్రీనివాసులు మాట్లాడుతూ మనదేశంలో జరుగుతున్న అడ బిడ్డల మరణాలకు ప్రధాన కారణం బాల్యవివాహాలే అని అందులో తల్లిదండ్రుల పాత్ర ఉందని , బాల్య వివాహాల ద్వారా బాల బాలికల హక్కులు హరించబడుతుందని, చదువుకునే వయసులో పిల్లలను చదువుకు దూరం చేసి వయసుకు మించిన సంసార భారం వారిపై మోపడం సరి కాదని బాల్యవివాహాల పరిణామం జన్మించే శిశువులపై కూడా ప్రభావం చూపుతుందని ప్రస్తుతం నాగరికతలో చోటు చేసుకున్న పరిణామాల దృశ్య గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులలో ఆడబిడ్డల పట్ల అభద్రతాభావం పెరుగుతుందని అది బాల్యవివాహాలకు దోహదపడవచ్చని ఇలాంటి బాల్యవివాహాలకు ఎవరైనా సహకరించిన, పాల్గొనిన, దోషులే అవుతారని ఎవరికైనా బాల్యవివాహాన్ని గురించిన విషయం తెలిసి కూడా పోలీసులకు గాని, బాల్య వివాహ నిరోధక అధికారులకు గానీ సమాచారం అందించకుంటే వారిపై కూడా చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు.

# పూతలపట్టు నియోజకవర్గంలో పోటీ పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

**రాష్ట్ర ముఖ్యమంత్రికి టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వినతి**

**స్వర్ణసాగరం తవణంపల్లె ఫిబ్రవరి-23**



రాష్ట్రంలో నిరుద్యోగుల కోసమని ఉద్యోగ ప్రకటనలు విడుదలవుతున్నాయి. కానీ పేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన తెలివైన విద్యార్థులు, నిరుద్యోగులు, కోచింగ్ సెంటర్లకు వెళ్లి లక్షల రూపాయలు చెల్లించి కోచింగ్ తీసుకోలేక, విలువైన మేధస్సు, తెలివితేటలు ఉన్నప్పటికీ కూడా ఉన్నప్పటికీ కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వీళ్ళందరి కోసం పూతలపట్టు నియోజకవర్గం లో ఐరాల గాని బంగారుపాల్యం లేక తవణంపల్లిలో జిల్లా స్థాయి పోటీ పరీక్షల నిర్వహణ కేంద్రాన్ని, ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని రేణిగుంట ఎయిర్పోర్ట్లో కలిసి విన్నవించడం జరిగింది. బ్యాంకింగ్, గ్రూప్ -1, గ్రూప్ -2, రైల్వే మరియు ఇతర పోటీ పరీక్షలకు తయారవ్వాలంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరుపేద, గ్రామీణ ప్రాంత విద్యార్థులు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, డిల్లి, కు వెళ్లి లక్షలాది రూపాయలు, డబ్బులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అప్పులు చేసి కోచింగ్లకు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. కావున సామాన్య, మధ్యతరగతి ,పేద, గ్రామీణ ప్రాంత విద్యార్థుల యొక్క సౌకర్యార్థం పూతలపట్టు నియోజకవర్గం లో జిల్లాస్థాయి పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. అని తెలిపారు.

# ఇద్దరు విద్యార్థుల మృతికి కారణమైన కారు డ్రైవర్ అరెస్టు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 23**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో గతవారం 18 వ తేది రాత్రి 8:15 గంటలకు పలమనేరు - చిత్తూరు ఎం బి టి రోడ్డు ఆర్ఆర్ నగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బంగారుపాళ్యం మండలం కరిడివారిపల్లి గ్రామానికి చెందిన పి.గౌతం వయస్సు-20 సంవత్సరములు, తగ్గువారిపల్లి పంచాయతీ సాయినగర్ కు చెందినఎన్.ఉమాపతి,వయస్సు-16 సంవత్సరములు అను వీరిద్దరూ మోటార్ సైకిల్ లో ఎం.వి. గిరి గ్రామం వైపు నుండి బంగారుపాళ్యం వైపు వస్తున్న సమయంలో బంగారుపాళ్యం నుండి పలమనేరు వైపుగా వెళుతున్న కారు డ్రైవర్ ఏ.నరేంద్ర కారును అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి మోటార్ సైకిల్ లో వస్తున్న ఇద్దరు విద్యార్థులను నిర్లక్ష్యంగా కారు నడిపి యాక్సిడెంట్ చేసి ఇద్దరు యువకులు మృతికి కారణమైన కారు డ్రైవర్ నరేంద్రను పోలీసులకు అందిన సమాచారం మేరకు ఆదివారం ఉదయం 9:30 గంటలకు రాగిమానుపెంట క్రాస్ వద్ద అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.కార్యక్రమంలో ఏఎస్ఐ లు రామచంద్రారెడ్డి,మల్లప్ప నాయుడు,హెడ్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ నీరజాక్షలు హోంగార్డ్ రామ్మూర్తి పాల్గొన్నారు.

# నామకరణానికి హాజరైన పూతల పట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్



**కాణిపాకం ఫిబ్రవరి 23 స్వర్ణ సాగరం**

నామకరణం మహోత్సవ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన పూతలపట్టు ఎమ్మెల్యే

ఆదివారం ఉదయం పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ తన స్వగ్రామం గొడుగుచింత లో సమీప బంధువు అయిన శిరీష జ్యోతీశ్వర్ దంపతుల కుమారుని నామకరణం కార్యక్రమానికి హాజరు అయి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి సరదాగా గడిపారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశంకు హాజరైనసోషల్ మీడియా ఇంచార్జి వంశీ యాదవ్



**స్వర్ణ సాగరం ఏర్పేడు :-**

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం వికృత మాల గ్రామంలో ఉన్న నీలాద్రి అపార్ట్మెంట్స్ లో జనసేన పార్టీ ఏర్పేడు మండలం ఇంచార్జి కిరణ్ కుమార్ రామిశెట్టి ఆధ్వ ర్యంలో వికృతమల జనసేన నాయకులు పర్యవేక్షణ లో జరిగిన ఆత్మీయ సమా వేశం లో జనసేన పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి వంశీ పాల్గొన్నారు కిరణ్ కుమార్ మాట్లాడుతు 2022 నుండి ఇప్పటి వరకు కష్ట పడుతూ పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను ప్రజలల్లోకి తీసుకు వెళ్తూ కార్యకర్త నుండి సోషల్ మీడియా ఇంచార్జి వరకు వచ్చారు ఒక పక్కన చిన్న పటి ఉద్యోగం చేసుకుంటా ఒక్క పక్క రాజకీయం ప్రజల సమస్యలు ఎప్పటికి అప్పుడు పై అధికారులకు తీసుకెళ్తూ ఉన్న వంశీ పలుగురు అభినందనలు తెలిపారు మండల ఇంచార్జి కిరణ్ కుమార్ మండల నాయకులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు వ్యక్తికి తీవ్ర గాయాలు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 23**

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది బాధిత తండ్రి కథనం మెరకు బండ్ల దొడ్డి గ్రామానికి చెందిన రాజేష్ వృత్తి రీత్యా పెయింట్ పని చేస్తున్నడు శనివారం పనులు ముగించుకుని తిరిగి బండ్ల దొడ్డి గ్రామానికి పోతుండగా తమిళనాడు నుండి బంగారుపాళ్యం వస్తున్న కారు రాజేష్ ను ఢీ కొట్టి పారిపోవడంతో రాజేష్ కు తీవ్ర గాయాలు కాగా 108 ద్వారా స్థానిక బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి సిమ్స్ కు తరలించినట్లు బాధితులు తెలిపారు కారు రాజేష్ ను ఢీకొని పారిపోతుండగా బలిజిపల్లి వద్ద పట్టుకుని పోలీసులకు స్వాధీనం చేశారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మామిడి అరటి టెంకాయ చెట్లను ద్వంసం చేసిన ఏనుగులు



**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఫిబ్రవరి 23**

బంగారుపాళ్యం మండల పరిధిలోని కిరమంద గ్రామానికి చెందిన రైతు హరికృష్ణ రెడ్డి కి చెందిన మామిడి, అరటి, టెంకాయ చెట్లను శనివారం రాత్రి ఏనుగులు మంద ద్వంసం చేసినట్లు బాధిత రైతు తెలిపారు ద్వంసం అయిన పంటను బంగారుపాళ్యం ఫారెస్టు అధికారులు పరిశీలించి పంట నష్టం పరిహారం కోసం ప్రభుత్వనికి నివేదిక పంపారు

# "ధాన్యపు రేట్లు తగ్గడంతో 'డీలాపడ్డ రైతులు'




**గత సంవత్సరంతో పోలిస్తే పుట్టికి 6000 నష్టం**

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23**

ప్రస్తుతం రైతులు పండించిన బిపిటి ఇతర రకాల ధాన్యపు రేట్లు గత సంవత్సరం కంటే తగ్గిపోవడంతోఅన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .పెట్టుబడులు అధికం కావడంతో తాము పండించిన ధాన్యానికి తగిన రేటు లభించకపోవడం మధ్యవర్తులు అడిగిన ధరకు ఇవ్వాల్సిన పరిస్థితి ఎదురైందని వారు పేర్కొన్నారు.గత సంవత్సరంపుట్టి రూ 23000 ఉండగా ప్రస్తుతం రూ 17300 కు పడిపోయిందని పుట్టింటికి రూ 6 వేల నష్టంరావడం జరిగిందన్నారు.గత సంవత్సరం రైతాంగం తమకు గిట్టుబాటు ధర లభించడం పట్ల లభించిన సంతోషం ఈ సంవత్సరం ఆవిరిగా మారిందని వారు వాపోయారు. మక్తాకౌలు రైతుల పరిస్థితి ఇంకా అగమ్య గోచరంగా మారినట్లు తెలిపారు

# స్వామివారి అన్నదానం గో సంరక్షణ ట్రస్టుకు విరాళం



ఆలయ ఏఈవో కి విరాళం అందజేస్తున్న దాతలు

**కాణిపాకం ,ఫిబ్రవరి 23 స్వర్ణ సాగరం**

స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్, గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్నదానం ట్రస్ట్ విరాళం – 2,50,232 రూపాయలు, గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం – 2,00,000 రూపాయలు మొత్తం – 4,50,232 దాత జి. శ్రీనివాసులు రెడ్డి , వారి కుటుంబ సభ్యులు నెల్లూరు వాస్తవ్యులు, దేవస్థానం వారు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి ఆశీర్వాదం మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ విగ్నేష్, తదితరులు ఉన్నారు.

# శ్రీ మహానందీశ్వర స్వామి ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పణ



పట్టు వస్త్రాల సమర్పించిన కాణిపాకం ఆలయ ఈవో పెంచల కిషోర్

**కాణిపాకం, ఫిబ్రవరి 23 స్వర్ణ సాగరం**

శ్రీ మహానందీశ్వర ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పణ. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నుండి శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానం మహానంది స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన కాణిపాకం దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , వారి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది, తర్వాత స్వామివారిని దర్శించుకుని వీరికి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన మహానంది దేవస్థానం కార్యనిర్వహణధికారి శ్రీనివాసులు రెడ్డి , ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థానం ఏఈవో మధు సూపర్డెంట్లు శ్రీనివాస్, కాణిపాకం దేవస్థానం సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, సిబ్బంది అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.



**తవణంపల్లి స్వర్ణసాగరం ఫిబ్రవరి 23**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ అరగొండ కార్యదర్శి కే మురుగేషన్ అన్నారు పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా చెత్త నుంచి సంపద తయారీ విలువ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో రెండో రోజు ఆదివారం ఇంటింటా చేత్త సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఆధ్వర్యంలో పంచాయతీ హరిత రాయబారులు పంచాయతీ పరిధిలోని అరగొండ పై మాగం, నల్లపరెడ్డిపల్లి, నల్లపరెడ్డి పల్లి కాలనీ, తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తడి చెత్త పొడి చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ పంచాయతీ పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా తమ ఇంటికి వచ్చే హరిత రాయబారులకు అందించి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త సంపద కేంద్రాలతో ఎంతో ఉపయోగం

**ఈ ఓ పి ఆర్ డి ఎం రేణుక**

**స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 23:**



గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉండేందుకు చెత్త సంపద కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఎం రేణుక పేర్కొన్నారు. మండలంలోని అత్తివరం, బట్లకనుపూరు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం తడి, పొడి చెత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ కార్మికులకు అందించాలన్నారు. చెత్త సంపద కేంద్రాలతో ఇళ్లలోని చెత్తను సేకరించి సేంద్రియ ఎరువులను తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామ పంచాయతీలలోని ప్రజలు ఇళ్లలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్ లను విరివిగా ఉపయోగించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు ప్రజల వద్ద నుంచి చెత్తను సేకరించి కేంద్రాలకు తరలించి పంచాయతీలు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీటి ట్యాంకులలో క్లోరినేషన్, కాలువలను పరిశుభ్రం చేయించాలన్నారు. పారిశుధ్య నిర్వహణ కార్యక్రమం మండలంలో ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రమణయ్య, ఉమామహేశ్వరి, నాయకులు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతి రాజ్ కమిషనర్ వారి ఆదేశాలతో పారిశుద్ధ్య పనులు

కార్యక్రమంలో విస్తరణ అధికారి సెక్రటరీలు

**ఐరాల, ఫిబ్రవరి 23 స్వర్ణ సాగరం**

కమీషనర్, పంచాయతీ రాజ్ వారి ఆదేశాలు మేరకు ఐరాల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు యందు 22. 02.2025 మరియు 23 .2 .2025 వ తేదీలలో ఇంటింటి నుండి తడి చెత్త మరియు పొడి చెత్త సేకరణ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడమైనది. ఐరాల మండలం నందు 28 గ్రామపంచాయతీలలో 252 హ్యాబిటేషన్స్,42 మంది హరిత రాయబారులు పనిచేయుచున్నారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన రెండు రోజులలో ఇంటింటి నుండి హరిత రాయబారుల ద్వారా తడి చెత్త,పొడి చెత్త సేకరించడమే కాకుండా ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి



అందించాలని, గ్రామ పంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఉన్నదని అందులో ఈ తడి చెత్త నుండి ఎరువు తయారు చేసి అమ్మడం జరుగుతుందని. పొడి చెత్తను కూడా అమ్మడం వలన పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని మరియు గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడం వలన ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించడమైనది. మరియు ఈ రెండు రోజుల స్పెషల్ డ్రైవ్ లో నాలుగు ట్రాక్టర్లు మూడు ఆటోలు 25 ట్రైసైకిళ్లు ఉపయోగించి గ్రామాలలోని చెత్తకుప్పలను పేడదిబ్బలను ఊరికి దూరంగా తరలించడం జరిగింది . ఈ కార్యక్రమం నందు మండల విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, పారిశుద్ధ్య సిబ్బంది, హరిత రాయబారులు పాల్గొన్నారు.

# “ఆదర్శానికి ఆలంబన”“అపస్’ పదవ తరగతి ప్రతిభా పోటీ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత దువ్వూరు

**ఇందుకూరుపేటస్వర్ణ సాగరం ఫిబ్రవరి 23**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) ఆదర్శానికి ఆలంబనగా నిలిచిందని బిజెపి సీనియర్ నేతవిశిష్ట అతిథి దువ్వూరు రాధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొత్తూరు జడ్పీ హైస్కూల్లో ఆదివారం ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి ప్రతిభా పోటీల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అపస్ సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.

ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రతిభ కనబరిచిన

1. ఎస్.కె నేహా ఫర్ హాత్ (జడ్పీహెచ్ ఎస్ ముదివర్తి పాలెం)
2. జి నవ్య కుమారి(జడ్పీహెచ్ఎస్ ముదివర్తి పాలెం)

.3 డి గోపీచంద్ (జడ్పీహెచ్ఎస్ నారాయణరెడ్డిపేట)





ప్రైవేట్ పాఠశాలల నుంచి 1 వై హర్షవర్ధన్ 2 సిహెచ్ వెంకట వైష్ణవి

(శ్రీ సాయిరాం ఇంగ్లీష్ మీడియం స్కూల్)

3 సిహెచ్ నాగ చైతన్య

(బి ఆర్ ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్)

వీరికి విశ్వ సాయి విద్యాసంస్థల నిర్వాహకులు ఇంటర్మీడియట్ లో 100% 75% 60% రాయితీ కల్పిస్తామని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిని సన్మానించారు ర్యాంకులు వచ్చిన విద్యార్థులను అభినందించి మెమెంటోలు అందజేశారు దాతలు కలికి కోదండరామిరెడ్డి రా వెల్లవీరేంద్ర నాయుడు దాసరి విజయ్ కుమార్ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో అపస్ నెల్లూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేకే రాజగోపాలాచార్యులు పి అనిల్ కుమార్ ఇందుకూరుపేట అధ్యక్ష కార్యదర్శులు బూదూరు కేశవ రామ్‌బి సుబ్బరాయుడు సీనియర్ నాయకులు డి శ్రీనివాసులు రెడ్డి స్థానిక నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

# సర్వేపల్లి లో టిడిపి బలోపేతం



ఎమ్మెల్యే సోమిరెడ్డి

**నెల్లూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23**

సర్వేపల్లి నియోజకవర్గంలో టిడిపి బలోపేత దిశలో ఉందని

శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు మండలం పేడూరు గ్రామం నుంచి స్థానిక నేతలు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గూడూరు నారాయణ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ తో సహా వైసీపీ నుంచి అధిక సంఖ్యలో టిడిపిలో చేరిన సందర్భంగా ఆయన స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో పేడూరు నుంచి 450 ఓట్ల మెజారిటీ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. చెముడుగుంట సర్పంచి వార్డు సభ్యులు వైసీపీ వదిలి టిడిపిలోకి వచ్చారన్నారు. తన సొంతూరు తో సమానమైన పేడూరు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.గతంలో పేడూరు చింతోపు మధ్య తారు రోడ్డు నిర్మాణం ద్వారా రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరినట్లు ఆయన తెలిపారు దీని కారణంగా భూముల విలువ పెరిగాయన్నారు కృష్ణారెడ్డి పాలెం నుంచి మాచర్ల వారి పాలెం కు రోడ్డు మంజూరు చేయగా వైసిపి పాలనలో పూర్తి కాలేదు అన్నారు. ఆ పనిని పూర్తి చేస్తామన్నారు పేడూరు పంచాయతీ పరిధిలో రూ 35 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం తో పాటు తాగునీటి పథకాలు పనులు చేస్తున్నట్లు తెలిపారు. వరి పొలాల్లో చేపట్టిన భారత పెట్రోలియం పైప్ లైన్ పనులు రైతుల కోరిక మేరకు నిలిపివేయడం జరిగిందన్నారు. తమిళనాడు తరహాలో పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# “రావెళ్లకు”ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ‘సన్మానం



**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23**

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నిర్వహణలో ఆదివారం ఇందుకూరుపేట ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్షపోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల అధ్యక్షులు సౌమ్యులు వివాదరహితులు

రావెళ్లవీరేంద్ర నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు వీరేంద్రను ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం విద్యార్థులప్రతిభను వెలికి తీయడంలో కృషి చేస్తుందని అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలోశ్రద్ధ చూపడం పట్ల ఆయన యూనియన్ పనితీరును ప్రశంసించారు ఈకార్యక్రమంలో మైపాడు టిడిపి నేత లెనిన్ యువజన నాయకుడు దొడ్ల మల్లికార్జున సూరి సుధీర్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# పారిశుధ్య నిర్వహణకు అందరూ సహకరించాలి



ఉపసర్పంచ్ గుంటమడుగు సుకుమార్ రాజు,

పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి

**స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 23:**

పారిశుద్ధ్య నిర్వహణకు పంచాయతీ ప్రజలు సహకరించాలని ఉపసర్పంచ్ గుంట మడుగు సుకుమార్ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి అన్నారు. మండలంలోని ఆర్మేనిపాడు పంచాయితీలో ప్రజలకు డస్ట్ బిన్ లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ప్రజలు ఇళ్లలోని తడి, పొడి చెత్త లను వేరువేరుగా పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. ప్రజల వద్ద నుంచి సేకరించిన చెత్తను పారిశుధ్య కార్మికులు చెత్త సంపద కేంద్రాలు తరలించి సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే రోడ్ల వెంబడి, కార్యాలయాల వద్ద ప్రజలు చెత్తను వేయకుండా డస్ట్ బిన్ లను ఉపయోగించాలని కోరారు. పంచాయతీలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. పంచాయతీ అభివృద్ధికి ప్రజలందరూ సహకారం అందించి ఇంటి పనులను చెల్లించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 26న కోడూరు శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగాఅన్న ప్రసాద వితరణ

కోడూరు దేవాలయాల పరిరక్షణ సమితి

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23**

మండలంలోని కోడూరు గ్రామంలో శ్రీ దూర్వాస మహాముని ప్రతిష్టించిన శ్రీ కామాక్షి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని 26 బుధవారం ఉదయం12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు కోడూరు దేవాలయాల పరిరక్షణ సమితి భక్తుల ఆధ్వర్యంలో 15వ అన్నదానప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు



# కలెక్షన్ ఆయన నైజం..

**సస్పెన్షన్ వేటువేసినా జ్ఞానోదయం కలగదెందుకు?...**

**ఎవరి మెప్పుకోసం స్వర్ణముఖిలోకి వాహనాలు వెళ్లకుండా గాడులు తీయించడం.....**

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 23.

చట్టాన్ని, న్యాయాన్ని కాపాడాల్సిన పోలీస్ బాసే కలెక్షన్ నైజంగా.. ఎవరు ఏమనుకున్నా పట్టించుకోకుండా, గతంలో జిల్లా ఉన్నతాధికారులు గుర్తించి సస్పెన్షన్ వేటు వేసినప్పటికీ తిరిగి విధుల్లోకి చేరి ఇప్పుడు కూడా జ్ఞానోదయం లేకుండా వ్యవహ రించడంపై అటు అధికారులు ఇటు సిబ్బందితో పాటు స్థానికులు ఆశ్చర్యం







వ్యక్తం చేస్తున్నారు. వసూళ్లే ఆయన నైజంగా వ్యవహరిస్తుండడంపై కొందరు స్థానికులు బాహాటకంగా విమర్శలు చేస్తున్నారు. స్వర్ణముఖి నదిని ఆధారం చేసుకుని 18 గ్రామాలకు త్రాగునీరు, 27 గ్రామాల్లోని 15వేల ఎకరాలకు పైగా సాగునీరు, రాజీవ్ టెక్నాలజీ మంచినీటి పథకం ద్వారా అనేక దూర ప్రాంతాలకు తాగునీరు సరఫరా అవుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకొని గత జగన్ ప్రభుత్వంలో కూడా అనేక మంది రైతులు హైకోర్టును ఆశ్రయించి స్వర్ణముఖిలో ఇసుక త్రవ్వకాలు, ఇసుక రీచ్ లను రద్దు చేసేలా ఆదేశాలు తీసుకున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని తీసుకురావడంతో ఇక్కడ పోలీస్ బాస్ కు అది ఒక వరంగా మారింది. పోలీస్ శాఖ ఉన్నతాధికారుల కళ్ళు కప్పి పుల్లూరు, మమ్మారెడ్డిగుంట, కలవకూరు, చింతపూడి, పెన్నేపల్లి, రావులపాడు, దిగుచావలి, కప్పగుంటకండ్రిగ, పాలచూరు గ్రామాలలోని ఇసుక వ్యాపారులతో నెల మాములపై బేరం కుదుర్చుకున్నారు. అయితే నెల మామూలు చెల్లించని ట్రాక్టర్లను స్వర్ణముఖి నదిలోకి దిగకుండా ఆయా ప్రాంతాల్లోని వ్యాపారులతోనే నిఘా ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారంతో ట్రాక్టర్లను అడ్డుకొని మామూళ్లు చెల్లించేంతవరకు ముందుకు కదలనివ్వకుండా వ్యవహరిస్తున్నట్లు కొందరు వ్యాపారులే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉచిత ఇసుక పాలసీకి ముందు ఒక్క ట్రాక్టర్ ఇసుక పట్టణాలలో 6వేలు వరకు ధర ఉండేది. దాంతో నెలకు ఒక్కో ట్రాక్టర్ నుండి 25వేలు చొప్పున 50 నుండి 70 ట్రాక్టర్ల పై అప్పట్లో వసూలు చేసినట్లు స్థానికుల ఆరోపిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఉచిత ఇసుక పాలసీ వల్ల ఇసుక ధర తగ్గిపోవడంతో ఒక్కో ట్రాక్టర్ నుండి 10వేలు చొప్పున వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

**ఉన్నతాధికారులను మెప్పించడం కోసం........**

మండలంలోని కలవకూరు, పుల్లూరు, రావులపాడు, కప్పగుంటకండ్రిగ, పాలచూరు, దిగివచావలి, పెన్నేపల్లి గ్రామాలలోని స్వర్ణముఖి నది నుండి ట్రాక్టర్లతో యదేచ్చగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న విషయంపై మీడియా లో వచ్చిన సందర్భాల్లో ఉన్నతాధికారుల మెప్పు పొందడం కోసం స్వర్ణముఖి నదిలోకి ట్రాక్టర్లు దిగకుండా దారికి అడ్డంగా యంత్రాలతో గాడి తీయించి ఇసుక అక్రమ వ్యాపారంతో తనకు ఎలాంటి సంబంధం లేదు అన్నట్టుగా ఇక్కడ పోలీస్ బాస్ వ్యవహరిస్తున్నారు.

**సస్పెన్షన్ వేటు వేసినా జ్ఞానోదయం లేదా?........**

గతంలో పనిచేసే చోట అవినీతి చక్రవర్తిగా గుర్తించిన జిల్లా ఉన్నతాధికారులు ఈయనపై సస్పెన్షన్ వేటు వేసి విఆర్ కు తరలించారు. ఏదో రకంగా మళ్ళీ పెళ్ళకూరలో బాధ్యతలు తీసుకున్నారు. ఒకసారి సస్పెన్షన్ వేటు వేసిన జ్ఞానోదయం లేకుండా అదే అవినీతి మార్గంలో జోరుగా కొనసాగడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రతి శుక్రవారం జాతీయ రహదారి మార్గంలో వెళ్లే మూగజీవాలను తరలించే వాహనాల నుండి నగదు వసూలు చేయడం. అలాగే పునబాక గ్రామ సమీపంలో ఉన్న ఓ పరిశ్రమకు జామాయిల్ కలపను తరలించే వాహనాలు నుండి నెల మామూళ్లు పుచ్చుకోవడం. అలాగే టెంకాయ తోపు, చిల్లకూరు, దొడ్లవారిమిట్ట, గుర్రప్పతోట గ్రామాల వద్ద డీజిల్ అక్రమ వ్యాపారుల నుండి మామూలళ్లు తీసుకోవడం. అదేవిధంగా పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న మద్యం బెల్టు దుకాణాల నుంచి నెల మామూలు వసూలు చేయడం ఇక్కడ పోలీస్ బాస్ నైజం. ఈఅవినీతి చక్రవర్తి పనితీరుపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతులకు ఉపయోగపడే టెక్నాలజీ మరింత పెరగాలి ..పరిటాల శ్రీరామ్

**రాప్తాడులో రైతు బడి అగ్రిషో కు విశేష స్పందన**

**రెండు రోజుల పాటు ప్రదర్శనను తిలకించిన వేలాది మంది రైతులు**

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:

మారుమూల ప్రాంతాల్లోని రైతులకు కూడా ఉపయోగపడే విధంగా టెక్నాలజీ రావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆకాంక్షించారు. రాప్తాడు మండల కేంద్రానికి సమీపంలో ఏర్పాటు చేసిన రైతు బడి అగ్రీ షో చివరి రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతు బడి య్యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు రాజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300కంపెనీలు 700పరికరాల వరకు ఏర్పాటు చేశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ ప్రదర్శనను వేలాది మంది రైతులు తిలకించారు. రెండవ రోజు శ్రీరామ్ ఈ ప్రదర్శన వద్దకు వచ్చి అక్కడ ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ ను తిలకించారు. కంపెనీ వివరాలు వారు అందిస్తున్న నూతన టెక్నాలజీ, వ్యవసాయ పద్ధతుల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేసిన ప్రతి కంపెనీ ప్రతినిధికి ఆయన రైతు బడి తరుపున మెమోంటో అందజేసి సన్మానం చేశారు. అనంతరం రైతు బడి రాజేంద్ర రెడ్డి ఈ ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు సహకరించినందుకు శ్రీరామ్ ను ఘనంగా




సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున వ్యవసాయానికి సంబంధించిన స్టాల్స్ రాప్తాడు ప్రాంతంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 3వందల కంపెనీలు ఇక్కడికి తరలివచ్చిన రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎరువులు, రసాయనాల వినియోగం వంటి వాటి గురించి ఓపిగ్గా వివరించారన్నారు. ఇలాంటి స్టాల్స్ లేదా కొత్త పద్ధతులను రైతులు టీవీల ద్వారానో లేక ఇతర మాధ్యమాల ద్వారా చూస్తే పూర్తి స్థాయిలో అర్థం కాదని.. ఇలా నేరుగా చూస్తేనే వాటి గురించి అర్థమవుతుందన్నారు. అందుకే ఎక్కడ ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేసినా తప్పకుండా వెళ్లాలన్నారు. వ్యవసాయంలో రైతులకు ఉపయోగపడే విధంగా ఎలాంటి సాంకేతికత వచ్చినా.. ఎలాంటి మెళుకవలు చెప్పినా పాటించాలన్నారు. అంతిమంగా రైతులకు పెట్టుబడులు తగ్గించడం, నూతన పంటల వైపు వెళ్లేలా చూడటం, పెట్టిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు రావడం అన్నది ముఖ్యమన్నారు. ఇంత భారీ స్థాయి ప్రదర్శనను రాప్తాడులో ఏర్పాటు చేసినందుకు రాజేంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఉపయోగపడే ఇలా కార్యక్రమాలు ఎవరు చేసినా తమ వంతు సహకారం అందిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు. మరోవైపు రైతుబడి రాజేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సహకారంతోనే ఇంత పెద్ద ప్రదర్శన ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. మూడు రోజుల పాటు 3వందల కంపెనీల ప్రతినిధులు ఇక్కడ శ్రమించారన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించడం, రైతుకు వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే తమ లక్ష్యమని రాజేంద్రరెడ్డి తెలిపారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన మాజీ ఎంపీ. నెలవల సుబ్రహ్మణ్యం.

**నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటు చేయటం 786 రఫీ చిరకాల అభిలాష.**

నాయుడుపేట.

నాయుడుపేట పట్టణంలోని సీఎస్ తేజ సెంటర్ కూడలి వద్ద మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడారు.పేదలకు కూడు,గూడు,గుడ్డ అందించాలన్న సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు.ఆయన విగ్రహాన్ని నాయుడుపేట పట్టణంలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.సి.ఎస్ తేజ సెంటర్ లోని మున్సిపాలిటీ కి సంబంధించిన స్థలంలో ఎన్టీఆర్ జయంతి నాటికి ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు తెలియజేశారు. ఆయన వెంట నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ,పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య,గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పసల గంగా ప్రసాద్,శోభన్ నాయుడు,పలుకూరు ముత్యాలయ్య,జువ్వలపాటి మస్తాన్, మైలారి రాజశేఖర్, గుంటూరు లక్ష్మయ్య,పసల చెంగయ్య,ఈవీఎస్ నాయుడు, రవికుమార్ పాల్గొన్నారు.

# పదవీ వీరమణ సన్మాన మహోత్సవం





వరదయ్య పాలెం స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23

ఎందరో పిల్లలను ఉత్తమ పౌరులుగా ఉన్నతస్థాయికి చేరేలా తీర్చిదిద్ది.. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన శాంతి సేవలు అనిర్వచనీయంఆర్ఆర్ కళ్యాణ మండపంలో ప్రధానోపాధ్యాయులు దాసరరాజు శాంతమ్మ పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు వేడుకలుబడి అనే చదువుల గుడిలో ఎందరో విద్యా కుసుమాలను నవ సమాజ నిర్మాతలుగా ఉన్నతస్థాయికి చేరేలా తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన రామిరెడ్డిపాలెం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరాజు శాంతమ్మ (w/o దివంగత ముప్పాళ్ళ పూర్ణచంద్రరాజు) సేవలు అభినందనీయం అనిర్వచనీయం అని ఏంఈవో సరస్వతి, మాజీ సర్పంచ్ చిన్నా, పలువురు ప్రధానోపాధ్యాయులు అభినందించారు.స్థానిక ఆర్ఆర్ కళ్యాణ మండపంలో పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు శాంతమ్మ ఆత్మీయ వీడ్కోలు వేడుకలు సహచర ఉపాధ్యాయులు ఆప్తులు ఆత్మీయులు బందువులు నడుమ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఉపాద్యాయులు పలువురు ప్రముఖులు ఆత్మీయులు ఆమెను గజమాలతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. వరదయ్యపాలెం కదూరు తాగేలి కురు%శీ%జలం రామిరెడ్డిపాలేంలలో పనిచేసి ప్రజల మన్ననలు పొందారని ప్రశంసించారు.

టీడిపి మాజీ అధ్యక్షుడు నరసరాజు, విశ్రాంత ఎంపిడిఓ సుబ్రమణ్యం రాజు, పాఠశాల కమిటీ ఛైర్మెన్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

# నిరంతర సేవకుడు.. పోరాడే నాయకుడు ఇక లేడు

**అవిశ్రాంత సేవకుడు...జనం కోరితే వచ్చిన మనిషి**

**ప్రజలతో మమేకం... అభివృద్ధి పనులు అనేకం**

**అందరివాడు, అందరిలో ఒకడు అతడే గున్నా......**

**సేవే పరమావధిగా పలు కార్యక్రమాలలో ప్రజా సేవకుడుగా....**



కురిచేడు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:

మానవత్వానికి నిలువుటద్దంగా నిలిచి ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంగా... ఎందరికో... మరెందరికో చేతనైన సహాయం చేస్తూ ఆదర్శంగా నిలిచాడు. గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో పలు పదవులను అలంకరించి మండలంలో పార్టీకే వన్నె తెచ్చిన వ్యక్తి, పార్టీలో పలు కార్యక్రమాలలో ఎంతో చురుకుగా పాల్గొని మెలిగిన మనిషి చనిపోవడం పార్టీకి తీరని లోటని పలువురు నాయకులు జీర్ణించుకోలేకపోవుచున్నారు. అవిశ్రాంత సేవకుడు... అందరూ మెచ్చినవాడు... పిన్న వయసు నుండి ప్రజాసేవకు అలవాటు పడిన వ్యక్తులలో ఆయన ముందు వరుసలో ఉంటారు. తనకు అవకాశం ఉంటే స్వయంగా తాను, అవకాశం లేకపోతే మిత్రులు, ఇంకా అందుబాటులో లేకపోతే పెద్దల సహకారంతో పది మందికి సహాయం చేయడం అతని నైజం. విద్యార్థి దశ నుండి సేవాభావంతో ముందుకు సాగుతూ అంచెలంచెలుగా ఎదిగి తెలుగుదేశం పార్టీలో చేరి పలు పదవులను అలంకరించినారు. పార్టీలో ప్రతి చిన్న కార్యకర్త నుండి పెద్ద పెద్ద నాయకుల (ఎమ్మెల్యేలు, మంత్రుల) దగ్గర కూడా పేరు ప్రతిష్టలు సంపాదించుకొని ఒక మహోన్నత వ్యక్తిగా నిలిచి, తిరిగిరాని లోకాలకు చేరుకున్నాడు.

# కొండిశెట్టి ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమం



పామూరు, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23

పామూరు గ్రామం లోని281 పోలింగ్ బూత్ లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన్ కీ బాత్ కార్యక్రమం ను కనిగిరి నియోజక వర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెలియజేసిన విషయాలు ప్రజలకు వివరించడం జరిగినది అందులో భాగంగా వన్యపానులను మనం సంరక్షించుకోవాలి, రానున్న పదవ తరగతి ఇంటర్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు నరేంద్ర మోడీ వినూత్నంగా ప్రారంభించిన పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని అందరూ తప్పకుండా చూడాలి పరీక్ష రాసేటప్పుడు టెన్షన్ వదిలి ఆనందంగా ఎగ్జామ్ రాస్తే ఫలితాలు మరింత అద్భుతంగా ఉంటాయని మోదీ తెలియజేశారని చెప్పారు. క్రికెట్ అభిమానులు క్రికెట్లో సెంచరీ కొడితే ఎంతో సంతోషంగా మనం ఆనందిస్తాము ఇటీవల ఇస్రో ఆధ్వర్యంలో 100వ రాకెట్ను విజయవంతంగా మనం పంపించడం జరిగినది ఆ విషయాన్ని ప్రజలతో పంచుకున్నారు. క్రీడాకారుల యొక్క పోరాట ప్రతిమ గురించి వారితో మాట్లాడించి సందేశాన్ని అందించడం జరిగినది. ఈ సందర్భంగా దేశ ప్రజలను తాను ముందుండి నడిపిస్తున్న మన ప్రియతమ నాయకుడు నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రూప్ 2 మెయిన్స్ వ్రాత పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఎస్పీ ఏఆర్ దామోదర్





## బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు

ఒంగోలు స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:

ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న గ్రూప్–2 మెయిన్స్ వ్రాత పరీక్షా సజావుగా సాగేందుకు జిల్లాలో పేస్ కాలేజీ –2, రైజ్ కాలేజీ –2, క్విజ్ కాలేజీ –1, హర్షిణి డిగ్రీ, పీజీ కాలేజీ–1నాగార్జున డిగ్రీ కాలేజీ–1 మొత్తం 7 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 4,544 మంది అభ్యర్థులు ఈ మెయిన్స్ పరీక్షకు హాజరుకానున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ వ్రాత పరీక్ష నిర్వహించే కేంద్రాలు నాగార్జున డిగ్రీ కాలేజీ, క్విజ్ కాలేజ్, రైజ్ కాలేజీ సెంటర్స్ పరీక్షా కేంద్రలను జిల్లా ఎస్పీ సందర్శించి, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు సిబ్బందికి పలు సూచనలు తెలియచేసినారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, డిజిటల్ వాచ్లు, బ్లూ టూత్, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్సును అనుమతించరాదని, పరీక్ష వ్రాసేందుకు వచ్చిన ప్రతి ఒక్క అభ్యర్థిని పూర్తిగా తనిఖీ (ఫ్రిస్కింగ్) చేసిన తర్వాతే పరీక్ష హాల్లోకి అనుమతించాలని సిబ్బందికి సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పరీక్ష నిర్వహక అధికారులకు ఎస్పీ తెలియజేశారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వెలుపల 144 సెక్షన్ అమలులో ఉందని, ఈ పరీక్షలు ముగిశాక ఆ పత్రాలు పటిష్ట భద్రతా నడుమ స్ట్రాంగు రూంలకు తరలించడం జరిగిందని, పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లు ముందుగానే మూయించామని, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ లో పోలీస్ హెల్ప్ డెస్క్ లను కూడా ఏర్పాటు చేయటం జరిగిందని, అత్యవసర సమయంలో అభ్యర్థుల కొరకు ప్రత్యేక పోలీస్ వాహనాలను రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని, అభ్యర్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, పరీక్షలు ప్రశాంతంగా మరియు సజావుగా నిర్వహించేలా పోలీస్ శాఖ తరఫు నుండి అన్ని చర్యలు తీసుకున్నామని తెలియచేసినారు. పరీక్షా కేంద్రాల వద్ద డ్రోన్ ద్వారా కూడా భద్రతను పర్యవేక్షిస్తున్నామని, ఎవరైనా అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సిఐ అజయ్ బాబు, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు, మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య మరియు ఎస్సైలు ఉన్నారు.

# నాయి బ్రాహ్మణుల సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంతో సాధ్యం

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23.



నాయి బ్రాహ్మణుల సంక్షేమం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మరియు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వినుకొండ సుబ్రహ్మణ్యం తెలియజేశారు. సోమవారం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళుతూ మార్గమధ్యంలోని కనిగిరిలో నాయి బ్రాహ్మణ సంఘ కార్యాలయాన్ని సందర్శించి సంఘీయులను కలిశారు. కనిగిరి టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, నాయి చైతన్య పరిషత్ జిల్లా అధ్యక్షులు గోపిశెట్టి బాల చెన్నారావు మరియు నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు ఈ సందర్భంగా వినుకొండ సుబ్రహ్మణ్యం ను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి వినుకొండ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుంచి తాను పార్టీలో కొనసాగుతూ నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి తన వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. నాయి బ్రాహ్మణుల జీవనాధారమైన క్షవర వృత్తిలోకి ఇతరులు రావడం విచారకరమని అన్నారు. క్షవర వృత్తి లోకి ఇతరులు రాకుండా నాయి బ్రాహ్మణులకు పేటెంట్ హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. గీత కార్మికులకు మద్యం దుకాణాలు పెట్టుకునేలా అవకాశం కల్పించి ఉపాధి చూపించడం జరిగిందని అదేవిధంగా నాయి బ్రాహ్మణులకు కూడా ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక దృష్టి ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధచాలని కోరారు. నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించేలా ఆర్థిక అభివృద్ధి సాధించేలా చైతన్యవంతం కావాలని సూచించారు. నాయి బ్రాహ్మణులకు చట్టసభల్లో సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు డాక్టర్ పచ్చవ చంద్రశేఖర్, రాచర్ల వెంకటనారాయణ, పాలూరి సత్యం, చింతలపూడి వాసుదేవరావు, ఈదర రవికుమార్, చింతలపూడి కరుణాసాగర్, ఈదర రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 24న పీఎం కిసాన్ నిధులు విడుదల



## రైతులు 28వ తేదీ లోపు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23

సోమవారం అనగా 24 వ తేదీన పీఎం కిసాన్ పథకంలో భాగంగా 19 వ విడత క్రింద చంద్రశేఖరపురం మండలంలో 4835 మంది రైతు కుటుంబాలకు 2000 చొప్పున మొత్తం 96,70,000 రూపాయలు రైతుల అకౌంట్లో అమౌంట్ ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం జరుతుందని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామంలో ఫార్మర్ రిజిస్టరీ క్యాంపు నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ మీద రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ మాట్లాడుతూపీఎం కిసాన్ డబ్బులు పడే రైతులందరు ఈనెల 28 వ తేదీ లోపు రైతు సేవా కేంద్రం నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ అనేది భూమి కలిగిన ప్రతీ రైతుకు ఒక ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను, సులభతరం పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు, గుర్తింపు సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే పెట్టుబడి సాయం కింద ఇచ్చేటటువంటి పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారము, పంటల బీమా, పంట రుణాలు, వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ వర్తిస్తాయని తెలిపారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్టరీ పోర్టల్ నందు రైతు వివరాలు నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడి 11అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య అని తెలిపారు. కావున రైతులు ఆధార్ నెంబరు, ఆధారు నెంబర్ కు లింక్ అయినటువంటి ఫోను నెంబరు మరియు పట్టాదారు పాస్ పుస్తకం లేదా 1 బి తీసుకొని మీకు దగ్గరలో గల రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్ళినట్లయితే ఫార్మర్ రిజిస్టరీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులు మరియు అధికారులు ఫార్మర్ రిజిస్టరీ గురించి ప్రచారం గ్రామంలో ప్రసారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి, శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకులు యం.వెంకటేశ్వర్లు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్రాగు నీరు అందించడమే ప్రధాన లక్ష్యం



## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:

కనిగిరి నియోజకవర్గంలో రామతీర్థం పైప్ లైన్ ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు సరఫరా చేసేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో పైప్ లైన్ లో ఉన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించారు. ఫ్లోరోసిస్ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు త్రాగునీరు ప్రధానమైన అంశమని గుర్తించారు. రామతీర్థం రిజర్వాయర్ నుంచి కనిగిరికి సరఫరా అయ్యే పైప్ లైన్ లో డామేజ్ అయిన పైపులను మార్చడమే కాకుండా, మొత్తం పైప్ లైన్‌ను డిఐ పైప్ లైన్ గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రణాళికలు చేశారు. దీనివల్ల సాగర్ నీటిని సమృద్ధిగా సరఫరా చేయడంతో పాటు ఫ్లోరైడ్ ప్రభావాన్ని తగ్గించేందుకు ఇది ఉపయుక్తంగా ఉంటుంది. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ అధికంగా ఉన్న గ్రామాలను మరియు పునుగొడు నీటి సరఫరా కేంద్రాన్ని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు సందర్శించారు. దిరిసవంచ, కమ్మవారిపల్లి, పునుగొడు ఎస్టీ కాలనీ, తదితర గ్రామాలలో నీటి నమూనాలను సేకరించి, ఫ్లోరైడ్ స్థాయులను అంచనా వేసి గ్రౌండ్ రిపోర్ట్ తయారు చేశారు. ఈ గ్రామాల్లో ఫ్లోరైడ్ లెవెల్స్ 4.9, 3.3, 5.7 పి పి ఎం ఉన్నట్లుగా గుర్తించారు. ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబల్యు ఎస్ ఈ.డి.బాల శంకరరావు, ఈ.ఈ.ఎం సురేష్ బాబు, డిఈఈ వి.విశ్వనాథరెడ్డి, ఏఈఈ ఎం.శ్రీకాంత్, నీటి నాణ్యత తనిఖీ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రకాశం

ఒంగోలు గుంటూరు శ్రీసత్యసాయి

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9966555303

# శీలంవారిపల్లి గ్రామంలో కదిరి వారి వివాహ వేడుకలు



సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23

సి యస్ పురం మండలంలోని శీలంవారిపల్లి గ్రామంనకు చెందిన కదిరి మాలకొండయ్య కామాంక్షమ్మ ప్రథమ పుత్రుడు గోపి, మణి కీర్తన వివాహం శీలంవారిపల్లి గ్రామం కోదండ రామస్వామి దేవస్థానంలోని కళ్యాణ మండపంలో ఘనముగా నిర్వహించారు ఈ సందర్భంగా శీలమువారిపల్లి గ్రామం చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో వివాహ మహోత్సవమునకు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఉండేల వారి వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి ముక్కు కాశి రెడ్డి

## కనిగిరి జడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:



కనిగిరి పట్టణంలోని పవిత్ర కళ్యాణ మండపంలో జరిగిన ఉండేల శ్రీనివాసరెడ్డి శ్రీదేవి కనిష్ఠ పుత్రిక యామిని వెడ్స్ వంశీ రెడ్డి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను మాజీ మంత్రి ముక్కు కాశి రెడ్డి, మడతల కస్తూరి రెడ్డి పాల్గొని ఆశీర్వదించ్చారు. ఈ కార్యక్రమంలో పిసిపల్లి జడ్పిటిసి ఓకే రెడ్డి పోలక సిద్ధారెడ్డి ఓబుల్ రెడ్డి తమ్మనేని రామచంద్ర రెడ్డి భోగాల మాలకొండ రెడ్డి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:

పామూరు మండలం పడమర కట్ట కింద పల్లి లో శ్రీ శ్యామల కామాక్షి సమేత మల్లేశ్వర స్వామి వారి 48వ కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను కనిగిరి వికలాంగులకు వేదిక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ మంగళవారం నుండి 27వ తేదీ గురువారం వరకు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి పూజా కార్యక్రమాలు కల్చరల్ ప్రోగ్రామ్స్ జరుగుతాయని భక్తులందరూ ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వాసవి సత్రాల సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ హక్కుల వేదిక అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్. ఎన్. రసూల్, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుపాటి పురంధేశ్వరి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాములపాటి

సి యస్ పురం, స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23



సిఎస్పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో నిర్వహించు 76వ సప్తాహ్నిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించినట్లు శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ పాములపాటి మాధవ్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఒంగోలు పర్యటనకు వచ్చినప్పుడు తప్పకుండా శ్రీ నారాయణ స్వామి దేవస్థానమును అలాగే భైరవకోనను సందర్శించి స్వామి వారిని దర్శించుకుంటానని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి భైరవకోన పర్యటక కేంద్రంగా శ్రీ నారాయణ స్వామి దేవస్థానంను అభివృద్ధిఅనంతరం శ్రీ నారాయణ స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

# మనం పడేసే ప్రతి మెతుకు పేదల ఆకలి బ్రతుకు

గుడ్ హెల్ప్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23.



మనం పడేసే ప్రతి మెతుకు పేదల ఆకలి బ్రతుకని గుడ్ హెల్ప్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఒక శుభాకార్యంలో మిగిలిపోయిన ఆహార పదార్థాలను సేకరించి గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి ముక్కు కాశిరెడ్డి గిరిజన కాలనిలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం ను మనం వృధా చేయకూడదని మనకు మిగిలే ఆహారం ఇతరులకు జీవం పోస్తుందని వృధాగా మనం పడేసే ప్రతి మెతుకు ఒకరి జీవితానికి ఆయువు అవుతుందని అన్నారు. దయచేసి మీకు ఎంత ఆహారం అవసరమోతుందో అంతే ఆహారాన్ని మీరు వండుకొని ఒకవేళ మిగిలిపోతుంది అని తెలిస్తే మీకు దగ్గరలో ఉన్న ఎవరైతే ఆకలి తో ఎదురుచూస్తున్నారో వారికి ఆహారాన్ని అందించాలని అన్నారు. ప్రతి మనిషి ఒకప్పుడు వేడుకలు జరిగినప్పుడు అవసరమైనంత మేరకే ఆహార పదార్థాలు వండి, సహపంక్తి భోజనాలు పెట్టే వారికి స్వయంగా వడ్డీస్తూ ఎవరికి ఎంత ఆహారం అవసరం ఉంటుందో అడిగి వడ్డించేవారని దానితో అన్నం వృధా అయ్యేది కాదని నేడు బఫె పద్ధతిలో భోజనాలు పెడుతున్నారని దాని వలన ఆహార పదార్దాలు చాలా వృధా అవుతున్నాయని అన్నారు. ఆహార పదార్థాలు వ్యర్థం కారణంగా పరిసరాలు కలుషితమై రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని అంతేకాక ఈ కుళ్ళిన ఆహార పదార్థాలు తినడంవల్ల అనేక పశువులు చనిపోతున్నాయని ఆహారాన్ని వృధా చేయకూడదని పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఆహార వృధా తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు

అల్లర్లు గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చేపట్టిన పోలీసులు

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:



ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ పర్యవేక్షణలో, తాడిమర్రి మండలం కాటి కోటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్తలు పోలీసులు చేపట్టారు. ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ పర్యవేక్షణలో తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు చిల్లా వారి పల్లి, చిలకొండయ్యపల్లి గ్రామాలలో ఆదివారం ఉదయం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా అల్లర్లు జరగకుండా కార్డెన్ సెర్చ్ నిర్వహించి అనుమానస్పద వ్యక్తులు, ఆసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక దృష్టి సాధించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లకుండా అందరూ ఈ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని డి.ఎస్.పి సూచించారు.

# నేత్రదాత కుటుంబ సభ్యులకు సత్కారం



ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:

ధర్మవరం పట్టణం రాంనగర్ కు చెందిన పూజారి రామాంజనేయులు ఫిబ్రవరి 10, 2025 గుండెపోటు తో మరణించగా నేత్రధానానికి సహకరించినందుకు గాను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై కుళ్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ చైర్మన్ డా.లక్ష్మణ్ ప్రసాద్ డైరెక్టర్ ఆపిల్ ఐ కేర్ ఆసుపత్రి డా.జగన్ మోహన్ డా.నరసింహులు మోహన్ కృష్ణా, అలంబన జనార్ధన్ టెక్నీషియన్ జి.రాఘవేంద్ర, విశ్వ దీప సేవా సంఘం ఫౌండర్ కోళ్ళమొరం చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షులు గాజుల సురేష్ సభ్యులు నేత్రదానానికి సహకరించిన పూజారి రామాంజనేయులు కుమారుడు పూజారి జగదీష్ కోడలు నటరాణి వారి కుటుంబ సభ్యులను సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమం లో విశ్వదీప సేవా సంఘం సభ్యులు సుబ్రమాణ్యం, జుజార్ రఘు, చంద్రశేఖర్ ప్రభాకర్ రెడ్డి, మాధవ, వెంకటేష్ నారాయణస్వామి, ధనుంజయ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పలు వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఈరలక్కప్ప

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23



మడకశిర నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలకప్ప పలు వివాహ మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడకశిర పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో మున్సిపల్ చైర్మన్ తనయుడు జయరాజ్ వివాహ కార్యక్రమంలో పాల్గొని తదనంతరం చంద్రమౌలేశ్వరి టెంపుల్ నందు గుడిబండ మండలం సింగేపల్లి గ్రామానికి చెందిన దివాకర్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించడం జరిగినది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మాజీ టీటీడీ బోర్డు మెంబర్ పోకల అశోక్ కుమార్, మాజీ ఆగ్రో చైర్మన్ నవీన్ నిచ్చల్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జమ్మనపల్లి మూర్తి, మడకశిర మండలం ఎంపీపీ కవిత సత్యనారాయణ,జిల్లా కార్యదర్శి జై కుమార్,అగళి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, మందలపల్లి సర్పంచ్ అశ్వత్, కురుబ శేషాద్రి, లక్ష్మీనారాయణ, రంగనాథ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో దుప్పట్లు పంపిణి

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:

కనిగిరి అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర కార్యాలయంలో కోట లక్ష్మీనరసింహం వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కోట వెంకటకృష్ణ ఆర్థిక సహాయంతో మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణం పరిధిలోని దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో వికలాంగులకు కోట లక్ష్మీ నరసమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాల మల్లికార్జున రావు మాట్లాడుతూ మదర్ సేవా సమితి వారు పేదల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు నిరంతరం నిరుపేదలకు ఇలానే వారి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన దివ్యాంగులకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్రాల సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, మదర్ సేవా సమితి అధ్యక్షులు ఎస్. ఎన్. రసూల్, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ నెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఆర్.ఎం.పి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, మాజీ ఏ.ఎం.సి .డైరెక్టర్ బొట్టు నియోజకవర్గ సెక్రటరీ మైనర్ బాబు, దళిత హక్కుల వేదిక ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య తదితరులు పాల్గొన్నారు.



# కనిగిరి మోడల్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో





రికార్డులు పరిశీలన అనుమతులు లేకుండా విధులకు డుమ్మా కొడుతున్న ప్రిన్సిపల్ పై ఆగ్రహం

మధ్యాహ్న భోజనం బాగుండడం లేదని డీఈఓ కు ఫిర్యాదు చేసిన విద్యార్థులు

పాఠశాలలో జరుగుతున్న పరిణామాలను డీఈఓ కు వివరించిన ఎస్ఎంసి కమిటీ

కనిగిరి స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23.

కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ ను ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ ఛాంబర్ లో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. ప్రిన్సిపల్ అనుమతులు లేకుండా విధులకు డుమ్మా కొడతున్నట్లు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో జరుగుతున్న పరిణామాలను డీఈవో దృష్టికి ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పి మోహన్, మాజీ చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు లు వినతి పత్రం ద్వారా తీసుకువచ్చారు. డిసెంబర్ నెలలో నూతన ప్రిన్సిపాల్ గా నియమితులైన పద్మావతి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని అడిగితే సమావేశాలకు వెళ్తున్నానని చెబుతున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ సక్రమంగా రాకపోవడంతో నాన్ టీచింగ్ స్టాఫ్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని డీఈవోకు తెలిపారు. ఇంటర్, పదవ తరగతి విద్యార్థులు ఇప్పటికీ మూడు దఫాలుగా కొట్లాడుకోవడం జరిగిందని ఒక విద్యార్థికి చేయి విరగడం జరిగిందని వివరించారు. ఎనిమిదో తరగతి బాలిక వాటర్ బాటిల్ లో కొద్ది రోజల క్రితం మగ విద్యార్థులు యూరిన్ పోసారని క్రమశిక్షణలోపించిందని తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులు సక్రమంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందించడం లేదని తెలిపారు. డిఇఓ విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగాలేదని డీఈఓ కు విద్యార్థులు తెలిపారు. పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనటం చూసి డీఈవో మండిపడ్డారు. వసతి గృహంలో ఈరోజు మెనూ ఎందుకు అమలు చేయలేదని వార్డెన్, కుకింగ్ వారిని ప్రశ్నించారు. చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలను అలంకరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రిన్సిపల్ విధులు నిర్వహణలో అలసత్వంపై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట ఒంగోలు, మార్కాపురం డిప్యూటీ డిఈఓ లు ఏ చంద్రమౌలేశ్వర్, ఆర్ శామ్యూల్ జాన్, ఎంఈఓ లు యూవి నారాయణరెడ్డి, జి సంజీవ్, డి రామిరెడ్డి, ఆర్ శ్రీనివాసులు, బి నరసింహారావు, రంగయ్య, ఆర్ కొండారెడ్డి, ఎం శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

# పేద ప్రజలకు సేవలు చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది



ఆలయ కమిటీ అధ్యక్షుడు, చైర్మన్

ధర్మవరం స్వర్ణ సాగరం, ఫిబ్రవరి 23:

పేద ప్రజలకు సేవలు చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు వెంకటరమణ, శిబిరం చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి) పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణంలో, ఆలయ అభివృద్ధి కమిటీ సంఘం తరపున 108వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతినెల ఇటువంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, దాతల సహాయ సహకారములతోనే నిర్వహించడంలో ఎంతో సంతోషం ఉంటుందని తెలిపారు. శిబిరదాతలుగా కీర్తిశేషులు వేల్పుల వెంకటమ్మ, కీర్తిశేషులు వేల్పుల బూసప్ప జ్ఞాపకార్థం వీరి కుమారుడు వేల్పుల వెంకటేశు అండ్ సన్స్ వారు నిర్వహించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో నిష్ణాతులైన వైద్యులైన డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు చిన్నపిల్లల డాక్టరు, డాక్టర్ ఎం సుబ్రహ్మణ్యం సర్జన్ హైదరాబాద్, దీవి జైతీపునేత గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ హైదరాబాద్, డాక్టర్ ఎస్. విట్టల్, డాక్టర్ వినయ్ రోగులకు వైద్య చికిత్సలను అందిస్తూ, ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను, నియమాలను తెలియజేయడం జరిగిందన్నారు. మొత్తం ఈ శిబిరంలో 290 మందికి వైద్య చికిత్సలతో పాటు నెలకు సరిపడు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి నాగరాజు, మామిళ్ళ సత్యనారాయణ తో పాటు బంధనాదం చిన్నికృష్ణ, పవన్, సుశీలమ్మ, పెద్దకోట్ల భాస్కర్, పెద్దకోట్ల విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శేష వాహన సేవ గ్రామోత్సవం

సి యస్ పురం, స్వర్ణ సాగరం ఫిబ్రవరి 23:



సి యస్ పురం మండలం మిట్టపాలెం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో శ్రీ నారాయణస్వామి వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, శ్రీ నారాయణ స్వామి కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో వైభవంగా పల్లకి సేవ, శేష వాహన సేవ, గ్రామోత్సవ కార్యక్రమంలను శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో 76వ సప్తాహ్నికమహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి శ్రీ నారాయణ స్వామి వార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యుత్ దీప కాంతుల నడుమ కనుల పండుగగా శేష వాహనంపై కొలువు దీర్చారు. అనంతరం కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాలలోని పురవీధులలో బాగా భజంత్రీలు నడుమ బ్యాండు వైద్యులతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కనులారా దర్శించుకుని పురవీధుల్లో నీటితో స్వామివారికి వారు పోసి కాయ కర్పూరం నీరాజనాలర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ,శ్రీ నారాయణస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, కొమ్మినేని వెంకట్రావు, శ్రీ నారాయణ స్వామి దేవస్థాన కమిటీ మాజీ సభ్యులు పాలపర్తి నారాయణరావు, కె శేషారెడ్డి, బైసాని మధుసూదన్ కండక్టర్, సుబ్బరాయుడు టీచర్, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ని సూపర్ స్పెషా లిటీ కార్పొరేట్ హాస్పిటల్ గా తీర్చి దిద్దుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి స్వర్గసాగరం, ఫిబ్రవరి 23.



కిడ్నీ రోగులకొరకు ప్రత్యేకమైన శ్రద్దతో డయాలసిస్ సెంటర్. అత్యాధునికమైన మిషన్ పరికరాలు సమకుర్చుతున్న గొప్ప మానవతావాది నియోజకవర్గం లో ప్రతి పల్లె కు సిమెంట్ రోడ్ నిర్మాణం ఆగమేఘాల మధ్య శివరాత్రి సందర్భంగా బైరవ కోన 1 టికీ 3సార్లు పర్యటన భైరవ కోన అభివృద్ధి పరిసరాలు పరిశుభ్రత "కోన" కు వచ్చే భక్తులకు సకల సదుపాయాలు దేవాలయం సిబ్బందికి, అటు అధికారులై న రెవిన్యూ, పోలీస్ భద్రత, దేవస్థానం దర్శించే భక్తదులకు ఏ లాంటి ఇబ్బందులు లేకుండా అన్ని తానే అయ్యి సలహాలు మొనిటరింగ్ పర్యవేక్షణ చేస్తున్న కనిగిరి నియోజకవర్గం ప్రజాసేవకుడా అందుకో నీసేవకు నా అభినందనలు అన్న, దాన సదుపాయములు దేవ స్థానం అభివృద్ధి.ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే స్టేషన్,సిమెంట్ రోడ్స్, అభివృద్ధి అంటే ఉగ్రన్న ఉగ్రన్న అంటే అభివృద్ధి అన్న నీవు నిజంగా గ్రేట్ లీడర్ కనిగిరి ప్రజలము సరైనటైమ్ లొ మంచి కష్టపడే ప్రజాసేవ కుడిని మేము నిన్ను ఎన్నుకోవడం ఆభగవంతుడు కనిగిరి అభివృద్ధి కోసం మాకు "ఉగ్రన్న ను ఇచ్చిన గొప్ప వరం" జై ఉగ్రన్న జయహో ఉగ్రన్న మీఅభిమాని జైభీమ్ రాజన్న.

# బిజినెస్

## అంబానీ, అదానీ కంపెనీల్లో షేర్లు కొన్న ప్రేమ్‌జీ ఇన్వెస్ట్



ఐటీ దిగ్గజం అజీమ్ ప్రేమ్‌జీకి చెందిన పెట్టుబడుల సంస్థ ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ తాజాగా 9 కంపెనీలలో షేర్లు కొనుగోలు చేసింది. ఈ జాబితాలో భారతీ ఎయిర్‌టెల్, జిందాల్ స్టీల్ అండ్ పవర్, రిలయన్స్ ఇండస్ట్రీస్ తదితరాలున్నాయి. ఓపెన్ మార్కెట్ లావాదేవీల ద్వారా ఇందుకు రూ. 446 కోట్లకుపైగా వెచ్చించింది. అనుబంధ సంస్థ పీఐ అపార్చునిటీస్ ఏఐఎఫ్‌వీ ఎల్‌ఎల్‌పీ ద్వారా ఎయిర్‌టెల్‌లో 5.44 లక్షల షేర్లు, జిందాల్ స్టీల్‌లో 9.72 లక్షల షేర్లు, రిలయన్స్‌లో 5.7 లక్షల షేర్లు, ఇన్ఫోసిస్‌లో 3.28 లక్షల షేర్లు సొంతం చేసుకుంది. ఈ బాటలో ఐసీఐసీఐ బ్యాంకులో 3.33 లక్షల షేర్లు, హిందాల్కోలో 8.13 లక్షల షేర్లు, అంబుజా సిమెంట్స్‌లో 5.14 లక్షల షేర్లు, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌లో 1.09 లక్షల షేర్లు, ఎస్‌బీఐ లైఫ్‌లో 84,375 షేర్లు చొప్పున కొనుగోలు చేసింది. ఒక్కో షేరునీ సగటున రూ. 477%-%1,807 ధరల శ్రేణిలో సొంతం చేసుకుంది. టారిష్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడింగ్ కంపెనీ ఈ వాటాలు విక్రయించింది.

# తప్పిన ఘోర ప్రమాదం

**బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జు**
**బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులకు సాయం**
**అందించిన సూళ్లూరుపేట ఎస్సై వేటూరి బ్రహ్మానాయుడు**

**స్వర్ణసాగరం, సూళ్లూరుపేట ఫిబ్రవరి 23 :** పాండిచ్చేరి నుండి విజయవాడకు బయలు దేరిన ప్రైవేట్ ట్రావెల్స్ చెందిన బస్సుఆదివారం అర్ధరాత్రి సూళ్లూరుపేట వట్రపాలెం సమీపంలో జాతీయ రహదారిపై బోల్తా పడింది ఈ ప్రమాదంలో 17 మంది క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందు కున్న వెంట నే కొన్ని నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలానికి చేరుకున సూళ్లూరు పేట ఎస్సై వేటూరి బ్రహ్మానాయుడు హుటాహుటిన క్షతగా త్రులకు సహాయక చీరలు అందించి సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ప్రాణనష్టం లెకపో వడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఆదివారం సాయంత్రం 34 మంది ప్రయాణికులతో పాండిచ్చేరి నుండి విజయవాడకు బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్స్ మార్నింగ్ స్టార్ బస్సు ఆదివారం అర్ధరాత్రి అనగా సోమవారం వేకువ జామున సూళ్లూరు పేట జాతీయ రహదారికు చేరుకుంది. చేరుకున్న కొన్ని నిమిషాల వ్యవధిలోనే సూళ్లూరుపేటలోని వట్రపాలెం క్రాస్ రోడ్ సమీపంలో 1గం 30 నింలకు ప్రమాదం చోటు చేసుకుంది.బస్సులోని ప్రయాణికులందరూ ఏసి స్లీపర్ క్లాస్ డబుల్ డాక్టర్ బస్సు కావడంతో అంతా గాఢ నిద్రలో ఉన్నారు. 17 మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి బస్సు ముందు భాగం బుజ్జ నుజ్జ కావడంతో ప్రయాణికు లందరూ బస్సులోనే చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న సూళ్లూరు పేట ఎస్సై వేటూరి బ్రహ్మానాయుడు హుటాహుతిన సంఘటన స్థలానికి చేరుకుని బస్సులో చిక్కుకున్న ప్రయాణికులకు స్థానికుల మరియు జాతీయ రహదారి భద్రతా సిబ్బందితో సంయుక్తంగా సహాయక చర్యలు అందించారు. బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను తీవ్రంగా శ్రమించి బయటకు తీసి హుటాహుటిన ప్రథమ చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు బోల్తాపడ్డానికి కారణం బస్సు డ్రైవర్ అతివేగము, నిర్లక్ష్యంగా బస్సు నడపడంమే కారణంని ప్రయాణికులు ఆరోపించారు. ఈ ప్రమాదంలో బస్సులో చిక్కుకున్న ప్రయాణికులు ఆహాగానాలు రోదనలతో ఉవ్వెత్తాయి. బస్సు డ్రైవర్ మరో ఇద్దరు ప్రయాణికులు తీవ్ర గాయాలు అయ్యాయి, ఇద్దరు ప్రయాణికుల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం చెన్నైలోని ఎస్.ఆర్.ఎం.వైద్యశాలకు తరలించారు. మరో 14 మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి ప్రథమ చికిత్సఅందించేందుకు సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం చోటు చేసుకోవడానికి కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సివుందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లడించిన సూళ్లూరుపేట ఎస్సై వేటూరి బ్రహ్మానాయుడు.









# ఐటీ ఉద్యోగుల జీతాలు ఈసారి ఎలా ఉంటాయంటే..



దేశంలో ఐటీ ఉద్యోగాలకు ) ఎనలేని క్రేజ్ ఉంది. అత్యధిక జీతాలే ఇందుకు కారణం. ఉద్యోగంలో చేరినప్పుడు రూ.లక్షల్లో ప్యాకేజీ లభించడమే కాదు.. ఏటా వేతనాల పెంపు కూడా అదే స్థాయిలో ఉంటుంది. కానీ ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. ఏటా తూతూ మంత్రంగా సింగిల్ డిజిట్‌లోనే జీతాలను పెంచుతున్నాయి ఐటీ కంపెనీలు. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఐటీ పరిశ్రమలో వేతన ఇంక్రిమెంట్లు మధ్యస్థంగా ఉంటాయని అంచనా. ప్రపంచ ఆర్థిక ఒడిదుడుకులు, అభివృద్ధి చెందుతున్న నైపుణ్య అవసరాలు, కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం పెరగడం వంటి కారణాలతో కంపెనీలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. దీంతో ఈ ఏడాది సగటు వేతన పెంపు 4-8.5 శాతం మధ్య ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**వేతన ఇంక్రిమెంట్లను ప్రభావితం చేసే అంశాలు**

గ్లోబల్ ఎకనామిక్ ఛాలెంజెస్: ఐటీ సేవల పరిశ్రమ ఆర్థిక అనిశ్చితితో సతమతమవుతోంది. ఇది విచక్షణ వ్యయం తగ్గడానికి, వ్యాపార ప్రాధాన్యతలను మార్చడానికి దారితీసింది. కంపెనీలు వేతన బడ్జెట్ల విషయంలో సంప్రదాయ పద్ధతిని అవలంబిస్తున్నాయి. కొన్ని సాంప్రదాయ ఏప్రిల్-జూన్ కాలానికి మించి అప్రైజల్ సైకిల్‌ను ఆలస్యం చేస్తున్నాయి. పెరుగుతున్న నైపుణ్య అవసరాలు: పరిశ్రమ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, నైపుణ్యాల ఆధారిత వేతనానికి ప్రాధాన్యత పెరుగుతోంది. సంస్థలు వ్యయాన్ని తగ్గించుకునేందుకు టైర్ 2 నియామకాలను ఉపయోగించుకుంటున్నాయి. మరోవైపు ప్రతిభావంతులను నిలుపునేందుకు నిలుపుదల బోనస్‌లు, ఎంప్లాయీ స్టాక్ ఓనర్‌షిప్ ప్లాన్లు ప్రాజెక్ట్ ఆధారిత ప్రోత్సాహకాలను అమలు చేస్తున్నాయి. ఏఐ స్వీకరణ: పెరుగుతున్న కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) స్వీకరణ శ్రామిక శక్తి నిర్మాణ వ్యవస్థలను పునర్నిర్మిస్తోంది. వేతన బడ్జెట్లను ప్రభావితం చేస్తోంది. ఏఐ ఆధారిత సామర్థ్యాలు, పెరుగుతున్న క్లయింట్ అవసరాలు మరింత జాగ్రత్తగా వనరులను కేటాయించడానికి కంపెనీలను ప్రేరేపిస్తున్నాయి.

**పరిశ్రమ నిపుణులు ఏమంటున్నారంటే..**

ఈ ఏడాది వేతనాల పెంపు చాలా జాగ్రత్తగా ఉందని టీమ్ లీజ్ డిజిటల్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ విజ్ పేర్కొన్నారు. '4-8.5 శాతం రేంజ్‌లో ఇంక్రిమెంట్లను ఇచ్చేందుకు పరిశ్రమ వర్గాలు చూస్తున్నాయి. ఇది మునుపటి సంవత్సరాలతో పోలిస్తే తక్కువ. ప్రపంచ ఆర్థిక సవాళ్లు, మారుతున్న వ్యాపార ప్రాధాన్యాలు ఈ మందగమనానికి ప్రధాన కారణం' అని వివరించారు.

మరోవైపు 5-8.5 శాతం వేతన పెంపు ఉంటుందని రీడ్ అండ్ విల్లో సీఈఓ జానూ మోటియానీ అంచనా వేశారు. రెండంకెల పెరుగుదల రోజులు పోయినట్లు కనిపిస్తోందని ఆమె పేర్కొన్నారు. పరిశ్రమ మరింత ఆచరణాత్మక ధోరణి అవలంభిస్తున్నందున సగటు పెరుగుదల 5-8.5 శాతం మధ్య ఉంటుందని ఆమె భావిస్తున్నారు.

# పాక్ పనిబట్టారు

**మనదే పైచేయి.. శ్రేయాస్ అర్ధసెంచరీ**
**చాంపియన్స్ ట్రోఫీ**

**దుబాయ్:** చాంపియన్స్ ట్రోఫీకి తలమానికంగా నిలిచిన భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అటు బౌలింగ్.. ఇటు బ్యాటింగ్‌లోనూ అదరగొట్టిన టీమిండియా వరుసగా రెండో విజయం అందుకుంది. ఆదివారం పాక్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (111 బంతుల్లో 7 ఫోర్లతో 100 నాటౌట్) అజేయ శతకం సాధించగా, మరో 45 బంతులుండగానే భారత్ ఆరు వికెట్ల తేడాతో నెగ్గింది. తద్వారా 2017 సీటీ ఫైనల్లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నట్టయ్యింది. గ్రూప్ 'ఏ'లో నాలుగు పాయింట్లతో భారత్ దాదాపు సెమీస్ బెర్త్‌ను ఖాయం చేసుకోగా, ఆఖరి మ్యాచ్ మార్చి 2న కివీసతో తలపడుతుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. సౌద్ షకీల్ (62), రిజ్వాన్ (46), ఖుష్‌దిల్ (38) కీలక ఇన్నింగ్స్ ఆడారు. స్పిన్నర్ కుల్దీపనకు మూడు, హార్దిక్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లకు 244 పరుగులు చేసి గెలిచింది. శ్రేయాస్ (56), గిల్ (46) సహకరించారు. విరాట్ శతకంలో 72 పరుగులు సింగిల్స్, డబుల్స్ రూపంలో రావడం అతడి ఫిట్‌నెస్ స్థాయిని తెలుపుతుంది. షహీన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు.

**సమష్టి రాణింపుతో..:** ఓ మాదిరి ఛేదనలో భారత్‌ను పాక్ బౌలర్లు పెద్దగా ఇబ్బంది పెట్టలేకపోయారు. దీనికితోడు వారి పేలవ ఫీల్డింగ్ కూడా తోడైంది. అటు విరాట్ సెంచరీ, శ్రేయాస్ హాఫ్ సెంచరీ, గిల్ సమన్వయ ఆటతీరుతో జట్టు సునాయాసంగా నెగ్గింది. ఆరంభంలో పేసర్ షహీన్ సూపర్ యార్కర్లతో కట్టడి చేసే ప్రయత్నం చేశాడు. కానీ రోహిత్ (20) రెండో ఓవర్‌లో 4,6తో ఎదురుదాడికి దిగాడు. అటు గిల్ మూడో ఓవర్‌లో రెండు ఫోర్లతో ఆకట్టుకున్నాడు. దీంతో ఒత్తిడిని తగ్గించారు. చివరకు షహీన్ ఇన్‌స్వింగ్ యార్కర్‌కు రోహిత్ క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. అయితే ఈ సంతోషాన్ని గిల్-విరాట్ వమ్ము చేశారు. షహీన్ వేసిన ఇన్నింగ్స్ ఏడో ఓవర్‌లో గిల్ మూడు ఫోర్లతో 14 రన్స్ రాబట్టి అతడి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. పిచ్‌ను అర్థం చేసుకుంటూ ఎక్కువగా సింగిల్స్‌పై దృష్టి సారిస్తూ వీరు స్కోరును ముందుకు నడిపారు. అయితే వరుసగా ఐదో 50ం స్కోరు ఖాయమనిపించిన వేళ గిల్‌ను స్పిన్నర్ అబ్రార్ బౌల్డ్ చేశాడు. దీంతో రెండో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత విరాట్‌కు జతగా శ్రేయాస్ కలవడంతో పాక్ బౌలర్ల కష్టాలు రెట్టింపయ్యాయి. అటు బంతి కూడా చక్కగా బ్యాట్ మీదకు రావడంతో ఈ జోడీ ఆడుతూ పాడుతూ బ్యాటింగ్ సాగించింది. ఈ క్రమంలో ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకోగా, అటు 36వ ఓవర్‌లోనే స్కోరు 200కి చేరింది. అయితే విజయానికి మరో 28 పరుగుల దూరంలో శ్రేయాస్ కవర్స్‌లో ఇచ్చిన క్యాచ్‌ను ఇమామ్ గాల్లోకి డైవ్ చేస్తూ పట్టేశాడు. తర్వాతి ఓవర్‌లోనే హార్దిక్ (8) కూడా వెనుదిరిగాడు. ఈ దశలో విరాట్ శతకానికి, జట్టు విజయానికి సమాన పరుగులు అవసరపడడంతో అభిమానుల్లో కాస్త ఉత్కంఠ నెలకొంది. కానీ 43వ ఓవర్‌లో ఓ చక్కటి ఫోర్‌తో ఆ రెండింటినీ పూర్తి చేసి అందరినీ సంబరాల్లో ముంచెత్తాడు.




**ఆదుకున్న షకీల్-రిజ్వాన్:** టాస్ గెలిచిన వెంటనే పాక్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఇక్కడి పిచ్ ఛేజింగ్‌కు కష్టమనే భావనలో ఈ నిర్ణయం తీసుకోగా.. భారత బౌలర్లు అంత సులువుగా పరుగులేమీ ఇవ్వలేదు. బంతి బ్యాట్ మీదకు రాకపోవడంతో పాక్ బ్యాటర్లు ఇబ్బందిపడ్డారు. అయితే సౌద్ షకీల్ అర్ధసెంచరీ, కెప్టెన్ రిజ్వాన్ సంయమన ఆటతీరుతో పాటు చివర్లో ఖుష్‌దిల్ వేగంతో జట్టు స్కోరు ఫర్వాలేదనిపించింది. షమి ఏకంగా ఐదు వైడ్లతో ఓవర్‌ను ఆరంభించడం గమనార్హం. ఇక ఓపెనర్ బాబర్ ఆజమ్ (23) క్రీజులో ఉన్నంత సేపు చక్కటి షాట్లతో ఆకట్టుకున్నాడు. ఐదు ఫోర్లతో జోరు మీదున్న అతడి నుంచి భారీ ఇన్నింగ్స్ వస్తుందనిపించినా హార్దిక్‌కు చిక్కాడు. ఆ వెంటనే మరో ఓపెనర్ ఇమామ్ (10)ను అక్షర్ కళ్లుచెదిరే రీతిలో రనౌట్ చేయడంతో పవర్‌ప్లేలో పాక్ రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో జట్టుపై ఒత్తిడి పడనీయకుండా కెప్టెన్ రిజ్వాన్, సౌద్ షకీల్ మాత్రం పట్టుదలగా ఆడారు. మధ్య ఓవర్లలో పిచ్ నెమ్మదించడంతో పరుగులు కష్టమయ్యాయి. ముఖ్యంగా స్పిన్నర్ కుల్దీప్ ఇబ్బందిపెట్టాడు. వికెట్‌ను కాపాడుకునే క్రమంలో రిజ్వాన్-షకీల్ జోడీ కూడా ఎలాంటి దూకుడు ప్రదర్శించలేదు. దీంతో 55 బంతులపాటు కనీసం ఫోర్ కూడా నమోదుకాలేదు. కానీ ఓపికతో ఆడిన ఈ ఇద్దరూ స్కోరును 34వ ఓవర్‌లో 150 దాటించారు. ఇక 24 ఓవర్లపాటు క్రీజులో నిలిచి భారత్‌ను విసిగించిన జోడీకి 34వ ఓవర్‌లో బ్రేక్ పడింది. రిజ్వాన్‌ను అక్షర్ బౌల్డ్ చేయడంతో మూడో వికెట్‌కు 104 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. ఈ వికెట్‌తో పాక్ బ్యాటింగ్ ఆర్డర్ కూడా చెల్లాచెదురైంది. హాఫ్ సెంచరీతో జోరు మీదున్న షకీల్‌ను తర్వాతి ఓవర్‌లో హార్దిక్ దెబ్బతీశాడు. ఆ తర్వాత కుల్దీప్ ఒకే ఓవర్‌లో రెండు వికెట్లతో పాక్‌ను మరింత ఒత్తిడిలోకి నెట్టాడు. చివర్లో ఖుష్‌దిల్ మాత్రం బంతికో పరుగు చొప్పున సాధించాడు. తమ ఇన్నింగ్స్‌లో తొలి సిక్సర్‌ను 42వ ఓవర్‌లో అతడే సాధించాడు. ఆఖరి ఓవర్‌లో ఖుష్‌దిల్ వికెట్‌ను రాణా తీయడంతో పాక్ ఆట ముగిసింది.

# స్పోర్ట్స్

## ఆ విరాటుడు సాక్షాత్కరించాడు!

**కోహ్లీ 51వ వన్డే శతకం**



సమకాలీన క్రికెట్‌లో తిరుగులేని బ్యాటర్ విరాట్ కోహ్లీ. మొత్తం 547 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అనుభవం అతడి సొంతం. మూడు ఫార్మాట్లలో కలిపి 27వేలకు పైగా పరుగులు. ఎన్నో రికార్డులతో 16 సంవత్సరాలుగా తనదైన ముద్ర. కానీ ఇటీవలి కాలంలో ఫామ్ కోల్పోయిన విరాట్ ఇంటా..బయటా..తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. దశాబ్దంన్నరకుపైగా అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న ఆటగాడు ఇంత సుదీర్ఘకాలం ఫామ్ లేమితో సతమతం కావడమా? ఎప్పటికి బయటపడతాడు ఆ తడ'బ్యాటు' నుంచి? ఎంతకాలం అతడికి ఇంకా జట్టులో చోటు ? అని తీవ్రంగా ప్రశ్నించిన వారూ లేకపోలేదు. అయితే బోర్డర్-గవాస్కర్ సిరీస్ తొలి టెస్ట్‌లో సెంచరీతో విరాట్ ఆట మళ్లీ గాడిలో పడినట్టేనని అతడి అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ తర్వాత నాలుగు టెస్ట్‌లలో అతడు నిరాశ పరిచాడు. చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్‌తో సిరీసలో ఆఖరి వన్డేలో హాఫ్ సెంచరీతో కోహ్లీ మళ్లీ టచ్‌లోకి వచ్చాడు. ఇక..ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో విరాట్ విఫలమయ్యాడు. దాంతో టోర్నీలో అతి కీలకమైన పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కోహ్లీ ఎలా ఆడతాడోననే ఆందోళన వ్యక్తమైంది. అయితే చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై మ్యాచ్ అంటే కోహ్లీ రెచ్చిపోతాడు. 2022 టీ20 వరల్డ్ కప్ మెల్‌బోర్న్ మ్యాచ్‌లో తన అద్భుత బ్యాటింగ్‌ను గుర్తు చేస్తూ..చాంపియన్స్ ట్రోఫీ పోరులో విరాట్ చెలరేగాడు. క్రీజులో కుదురుకొనే వరకు బ్యాక్‌ఫుట్ గేమ్ ఆడిన కోహ్లీ ఆపై క్రీజు బయటకు వచ్చి సంధించిన షాట్లు అదరహో అనిపించాయి. హారిస్ రౌఫ్ బౌలింగ్‌లో కవర్స్ దిశగా అతడు కొట్టిన బౌండరీ చూసి తీరాల్సిందే. చాన్నాళ్ల తర్వాత తన ట్రేడ్‌మార్క్ షాట్లతో ఫ్యాన్స్‌ను ఉర్రూతలూగించాడు. ఓర్పు, నేర్పు ఇన్నింగ్స్‌తో టీమిండియా విజయంలో మరోసారి కీలక భూమిక పోషించాడు. అజేయ సెంచరీతో తనలో ఇంకా సత్తా ఉందని నిరూపించాడు. ఇక విరాట్ ఒక్కో షాట్ కొడుతుంటే కెప్టెన్ రోహిత్ శర్మలో కలిగిన ఆనందం అంతా ఇంతాకాదు. అతడి ఒక్కో షాట్‌కు చప్పట్లు చరిచి కోహ్లీలో ఉత్సాహం నింపాడు. చివరగా విరాట్ సెంచరీ మార్క్ చేరగానే రోహిత్ సంతోషం రెండింతలైంది.

స్వర్ణసాగరం





# త్రిషతోనే కాదు ఆమె కుమార్తెతోనూ సినిమా స్కూల్‌కు వెళ్తా

సినిమా అనే స్కూల్‌కు హీరోయిన్ త్రిషతోనే కాదని, ఆమె కుమార్తెతో కూడా కలిసి వెళ్తానని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ అన్నారు. చెన్నైలో తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో కమల్ హాసన్, త్రిష పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'థగ్‌లైఫ్' మూవీలో కమల్‌తో కలిసి నటించిన అనుభవంపై త్రిష స్పందిస్తూ.. 'థగ్‌లైఫ్' చిత్రంలో నటించడం గొప్ప అనుభవంగా భావిస్తున్నా అన్నారు. కమల్ హాసన్ వద్ద అనేక విషయాలు నేర్చుకున్నానని, ఆయనతో కలిసి ఒక పాఠశాలకు వెళ్ళిన అనుభూతిని పొందానని త్రిష చెప్పారు. ఆ స్కూల్‌లో అనేక విషయాలు తెలుసుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా కమల్ స్పందిస్తూ.. 'నిజమే.. నేను త్రిషతో కలిసి స్కూల్‌కు వెళ్ళాను. అక్కడ అనేక విషయాలు నేర్చుకున్నాం. గురుస్థానం అనేది నాకొద్దు. అది దివంగత కే బాలచందర్‌తోనే ఉండిపోనివ్వండి' అన్నారు. తాను ఎల్లవేళలా ఒక విద్యార్థిగానే ఉండేందుకు ఇష్టపడతానని, త్రిషతో కలిసి స్కూలుకు వెళ్ళా నని కమల్ చెప్పారు. ఆ తరువాత ఆమె కుమార్తెతో కూడా పాఠశాలకు వెళతానని అన్నారు. సినిమా అనేది చాలా పెద్దదని, తాను 5వ తరగతి వరకు మాత్రమే నేర్పించగలనని వ్యాఖ్యానించారు. పీహెచ్‌డీ స్థాయికి నేను నేర్పించలేనని, ఆ స్థాయిలో నేను నేర్చుకోలేదని అన్నారు. సినిమా అనేది అనేక విషయాల సమ్మేళనమని పేర్కొన్నారు.

# 'మజాకా' ట్రైలర్‌లో పీపుల్స్ స్టార్.. తప్పు సరిచేసుకున్న సందీప్

త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో సందీప్ కిషన్ రీతూ వర్మ జంటగా నటిస్తున్న చిత్రం 'మజాకా'. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం శివరాత్రి కానుకగా ఈ నెల 26న విడుదల కానుంది. అయితే, తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు. నేను లోకల్,హలో గురు ప్రేమకోసమే,సినిమా చూపిస్త మావ ,ధమాకా వంటి సినిమాలతో దర్శకుడిగా త్రినాథరావుకు మంచి గుర్తింపు వచ్చింది. ఇప్పుడు ఆయన నుంచి మజాకా మూవీ వస్తుండటంతో ప్రేక్షకులలో మంచి అంచనాలే ఉన్నాయి. తాజాగా విడుదలైన మజాకా ట్రైలర్ టైటిల్ కార్డ్‌లో హీరో సందీప్ కిషన్‌కు 'పీపుల్స్ స్టార్' అనే ట్యాగ్‌లైన్ చేర్చారు. పీపుల్స్ స్టార్ అంటే ఎవరికైనా వెంటనే గుర్తుకొచ్చే పేరు ఆర్. నారాయణమూర్తి అని తెలిసిందే. దీంతో ఈ విషయంపై పలు అభ్యంతరాలు రావడంతో ఆయన వెంటనే స్పందించారు. ఆర్ . నారాయణమూర్తికి పీపుల్స్ స్టార్ ట్యాగ్ లైన్ ఉన్న విషయం తనకు తెలియదని సందీప్ కిషన్ వివరణ ఇచ్చారు. తనకు ట్యాగ్ లైన్స్‌తో ఎలాంటి పనిలేదన్నారు. వాటిని పెద్దగా పట్టించుకోనని తెలిపారు. అయితే, నారాయమూర్తి సినిమాలు చాలా బాగుంటాయని, ఆయనకు తాను కూడా అభిమానినని పేర్కొన్నారు. మజాకా సినిమా కోసం పీపుల్స్ స్టార్ అనే ట్యాగ్ లైన్‌ను తాను పెట్టుకోలేదు. నిర్మాత అనిల్ సుంకర పెట్టారని సందీప్ కిషన్ వివరణ ఇచ్చారు. మజాకా చిత్రంలో సందీప్ కిషన్ – రావు రమేశ్ తండ్రీ తనయుల పాత్రల్లో సందడి చేయనున్నారు. తనయుడు ఒక అమ్మాయితో.. తండ్రి మరో అమ్మాయితో ప్రేమలో పడటం.. సరదాగా సాగే జీవితాల్లో వారికి వచ్చిన సమస్య ఏమిటి? దానిని వారెలా అధిగమించారు? అనే అంశాలతో ఈ సినిమా రూపొందుకున్నట్లు తెలుస్తోంది.






# సమ్మర్ కే జాతకం చెబుతానంటున్న సారంగపాణి

శ్రీదేవి మూవీస్ పతాకంపై సీనియర్ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్న సినిమా 'సారంగపాణి జాతకం' మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో ప్రియదర్శి రూప కొడవాయూర్ జంటగా నటించారు. ఇప్పటికే ఈ సినిమాను విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' ట్రెండ్ అవుతున్నాయి. అలానే టీజర్ కు మంచి స్పందన లభిస్తోంది. 'జెంటిల్ మన్, సమ్మోహనం' చిత్రాల దర్వాత శ్రీదేవి మూవీస్ బ్యానర్ లో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కిస్తున్న మూడో చిత్రమిది. ఈ సినిమాను వేసవి కానుకగా విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తాజాగా తెలిపారు. సినిమా చిత్రీకరణ పూర్తయ్యిందని, డబ్బింగ్ తో పాటు ఇతర పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ సైతం తుదిదశకు చేరుకుందని తెలిపారు. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు ఈ సినిమా జవాబు ఇస్తుందని, ఇంటిల్లిపాదిని కడుపుబ్బా నవ్వించే సన్నివేశాలు ఇందులో ఉంటాయని మోహనకృష్ణ ఇంద్రగంటి తెలిపారు. వివేక్ సాగర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు.



ఆ స్టార్ హీరోతో 20 నిమిషాల సీన్..

# దెబ్బక్ కెరీర్ మారిపోయింది

యూట్యూబ్‌లో షార్ట్ ఫిల్మ్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. బాలీవుడ్ లో చిన్న చిన్న సినిమాల్లో కథానాయికగా నటించి మెప్పించింది. ఇండస్ట్రీలోకి వచ్చిన పదేళ్లకు హీరోయిన్ గా సరైన బ్రేక్ సొంతం చేసుకుంది. బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ తో కలిసి చేసిన ఓ 20 నిమిషాల సీన్ ఆమె కెరీర్ ను మలుపు తిప్పింది. దీంతో పాన్ ఇండియా లెవల్లో ఆమె పేరు మారుమోగింది. ప్రస్తుతం ఆమె బీటౌన్ మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ త్రిప్తి డిమ్రీ. 2023లో విడుదలైన యానిమల్ సినిమాతో ఈ ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన యానిమల్ చిత్రంలో రణబీర్ కపూర్, రష్మిక మందన్నా జంటగా నటించిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ.900 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమాలో రణబీర్, త్రిప్తి డిమ్రీ మధ్య వచ్చే సీన్ ఎంత సంచలనం సృష్టించిందో చెప్పక్కర్లేదు. దీంతో ఆమె పేరు మారుమోగింది. ఈరోజు త్రిప్తి పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమెకు సోషల్ మీడియా వేదికగా అభిమానులు, సినీ తారలు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. ఉత్తరాఖండ్‌లోని ఒక చిన్న గ్రామానికి చెందిన తృప్తి ఢిల్లీలో చదువుకుంది. చిన్నప్పటి నుంచి ఆమెకు యాక్టింగ్ అంటే చాలా ఇష్టం. తృప్తి యూట్యూబ్ సృష్టికర్త అని, 'విప్రా డైలాగ్స్' ఛానెల్‌లో పలు ప్రకటనలలో నటించింది. యూట్యూబ్‌లో తన అనుభవాల తర్వాత, ఆమె మోడలింగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఆమె 'యానిమల్' చిత్రంలో బాబీ డియోల్ సోదరుడిగా నటించిన సౌరభ్ సచ్‌దేవా నుండి నటన పాఠాలు నేర్చుకుంది. ఆమె 2017 లో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. సన్నీ డియోల్, బాబీ డియోల్ చిత్రం 'పోస్టర్ బాయ్స్' చిత్రంతో గుర్తింపు వచ్చింది. ఆ తర్వాత లైలా మజ్ను, బుల్బుల్, కాలా చిత్రాలతో మరింత ఫేమస్ అయ్యింది. యానిమల్ సినిమా ఆమె కెరీర్ మలుపు తిప్పింది. ఇటీవలే భూల్ భూలయ్యా 3 చిత్రంలో నటించింది.